**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వారా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:365 | ఆదివారం సెప్టెంబర్ 13,2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## 'బ్రిక్స్' ఎవరికీ వ్యతిరేకం కాదు: మోదీ

- 'బ్రిక్స్' ఎవరికీ వ్యతిరేకం కాదు: మోదీ
- ప్రపంచ సంఘర్షణలకు పరిష్కారం చూపాలి
- గ్లోబల్ సౌత్‌కు నిర్ణయాల్లో భాగస్వామ్యం
- ఏఐ, సైబర్, బయోటెక్‌లో సహకారం
- ఐరాస భద్రతామండలిలో సంస్కరణలు
- పలు దేశాలకు శాశ్వత సభ్యత్వం కల్పించాలి



మిగతాది 2లో

## బ్రిక్స్ డిక్లరేషన్.. సభ్యదేశాల మధ్య కుదిరిన ఏకాభిప్రాయం

- ఏకపక్ష యుద్ధాలను ఖండించేందుకు నిర్ణయం
- ఇరాన్--యూఏఈ విభేదాలపై చర్చలు
- ఆర్థిక, ఇంధన రంగాల్లో సహకారం

### బ్రిక్స్ డిక్లరేషన్‌పై ఏకాభిప్రాయం

బ్రిక్స్ డిక్లరేషన్ కోసం సభ్య దేశాల మధ్య ఏకాభిప్రాయం కుదిరింది. దేశం పేరును ప్రస్తావించకుండా.. ఏ దేశమైనా చేసే ఏకపక్ష యుద్ధాన్ని ఖండించే ఉమ్మడి ప్రకటనను వెలువరించడానికి



మిగతాది 2లో

## లాల్‌బాగ్‌చా ప్రసాద వ్యర్థాలు.. ఆ ఆస్పత్రులకు వెలుగునిస్తాయి..!



ముంబయి లో అత్యంత ప్రాచుర్యం పొందిన లాల్‌బాగ్‌చా రాజా గణపతి నవరాత్రి ఉత్సవాలకు సిద్ధమయ్యారు. 1934 నుంచి లాల్‌బాగ్‌చా మార్కెట్‌లో కొలువుదీరే ఈ గణనాథుడి వేడుకలు ఎంతో ఘనంగా జరుగుతాయి. ఇక్కడికి పెద్ద సంఖ్యలో సినీ, రాజకీయ ప్రముఖులు వస్తుంటారు. ఈ సారి ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు చేస్తోన్న బృహన్ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ కీలక ప్రకటన చేసింది. మండపం వద్ద ఆహార వ్యర్థాలను విద్యుత్‌గా మార్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపింది. నవరాత్రి సమయంలో ఈ మండపం వద్ద రోజుకు 8-10 టన్నుల సేంద్రియ వ్యర్థాలు పేరుకుంటాయి. ఆ వ్యర్థాలను బయో ఎలక్ట్రిసిటీ గా మార్చి, స్థానిక ఆస్పత్రులలో విద్యుత్ ఉత్పత్తికి వినియోగించనున్నట్లు అధికారులు తెలిపారు.

మిగతాది 2లో

## ఎంత బుకాయించినా చేసిన తప్పు నుంచి తప్పించుకోలేరు:

- బుకాయించినా తప్పించుకోలేరు: హరీశ్‌రావు
- 22ఏపై మంత్రి సమాధానం ఇవ్వలేదు
- ప్రశ్నించినందుకే సస్పెండ్ చేశారంటూ ఆరోపణ
- సీఎం ఇంటి భూమిని తెలగించారు
- 9,200 డాక్యుమెంట్లపై హరీశ్‌రావు ఆరోపణ
- 22ఏ నుంచి భూములు ఎప్పటిలోగా తెలగిస్తారు?



మిగతాది 2లో

## 22ఏ మా ప్రభుత్వం తీసుకురాలేదు.. 1999లోనే అమల్లోకి: మంత్రి పొంగులేటి

హైదరాబాద్: 22ఏ నిషేధిత భూముల అంశంపై తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. 22ఏను తమ ప్రభుత్వం కొత్తగా తీసుకురాలేదని, 1999లోనే 22ఏ నిబంధన అమల్లోకి వచ్చిందని స్పష్టం చేశారు. అసైన్డ్, ప్రభుత్వ భూములను కాపాడుకునేందుకే 22ఏను తీసుకొచ్చారని తెలిపారు. 2015లో 22ఏ అంశంపై ఐదుగురు సభ్యుల ధర్మాసనం తీర్పు ఇచ్చిందని పొంగులేటి అన్నారు. కోర్టు ఆదేశాల మేరకు 22ఏ భూములను ఐదు కేటగిరీలుగా విభజించారని, అనంతరం 2016లో జీవో నంబర్ 121ను తీసుకొచ్చారని చెప్పారు. అయితే జీవో జారీ చేసినప్పటికీ అందుకు సంబంధించిన విధివిధానాలను ప్రకటించలేదన్నారు.
ధరణి తీసుకొచ్చే క్రమంలో కోర్టు ఆదేశాలను పక్కన పెట్టారని పొంగులేటి ఆరోపించారు. 2017 నుంచి 2025 వరకు 28,611 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.




- 22ఏను మా ప్రభుత్వం తీసుకురాలేదు.. 1999లోనే అమల్లోకి వచ్చింది.
- అసైన్డ్, ప్రభుత్వ భూములను కాపాడుకునేందుకే 22ఏను తీసుకొచ్చాం.
- 2015లో ఐదుగురు సభ్యుల ధర్మాసనం తీర్పు ఇచ్చింది.
- కోర్టు ఆదేశాల ప్రకారం 22ఏ భూములను ఐదు కేటగిరీలుగా విభజించారు.
- ధరణి తీసుకొచ్చే క్రమంలో కోర్టు ఆదేశాలను పక్కన పెట్టారు.
- నకిలీ జీవోలు సృష్టించిన వారిపై ఇప్పటికే ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశాం.

మిగతాది 2లో

## గిట్టుబాటు ధర లేకపోతే.. ప్రభుత్వం అండగా నిలుస్తోంది: అచ్చెన్నాయుడు



అమరావతి: పంటకు గిట్టుబాటు ధర లేక రైతు నష్టపోయే పరిస్థితి వస్తే.. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని అండగా నిలుస్తోందని ఏపీ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వ హయాంలో మార్కెట్ ఇంటర్వెన్షన్ పేరుతో భారీగా ప్రచారం చేసుకున్నా.. రైతులకు మాత్రం ఆ స్థాయిలో ప్రయోజనం దక్కలేదని విమర్శించారు. ఐదేళ్లలో మార్కెట్ ఇంటర్వెన్షన్ కోసం రూ.2,140 కోట్లు బడ్జెట్‌లో కేటాయించినట్లు చూపించి.. వాస్తవంగా రూ.1,475 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని చెప్పారు. పేజి 2లో ▶






## ఆరోగ్య రంగాన్ని మరింత పటిష్టం చేస్తాం.. పేదల ఖర్చు తగ్గిస్తాం: సీఎం చంద్రబాబు

- ఆరోగ్య రంగాన్ని మరింత పటిష్టం చేస్తాం: చంద్రబాబు
- పేదల వైద్య ఖర్చు తగ్గిస్తాం
- 500 బెడ్లతో క్రిటికల్ కేర్ సేవలు
- సంజీవని ప్రాజెక్ట్ గేమ్‌ఛేంజర్
- అర్హులకు రూ.5 లక్షల ఆరోగ్య బీమా
- రూ.64 వేల కోట్లతో ఆరోగ్య వ్యవస్థ బలోపేతం
- ఏపీలో 24 క్రిటికల్ కేర్ బ్లాకులు



మిగతాది 2లో

అమరావతి: కేంద్రం సహకారం, రాష్ట్ర సంకల్పం, ప్రజల భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్‌కు దేశంలోనే నెం.1 స్థానం దక్కిందని సీఎం చంద్రబాబు అన్నారు. విజయవాడ లోని పాత ప్రభుత్వ ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ బ్లాక్, ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌లను కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. 500 బెడ్లతో క్రిటికల్ కేర్ సేవలు అందుబాటులోకి వచ్చాయని, తద్వారా పేద, మధ్యతరగతి వర్గాలకు గణనీయంగా ఖర్చు తగ్గుతుందని చెప్పారు. రాష్ట్రంలో ఆరోగ్య రంగాన్ని మరింత పటిష్టం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సంజీవని ప్రాజెక్ట్ గేమ్‌ఛేంజర్‌గా మారబోతోందన్నారు.
"ప్రధాని మోదీ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్‌గా మారబోతోంది. ఆయుష్మాన్ భారత్ పథకంతో చాలామందికి ప్రయోజనం చేకూరుతుంది. అర్హులైన వారికి రూ.5లక్షల ఆరోగ్య బీమా వర్తిస్తుంది. జేపీ నడ్డా నాయకత్వంలో ఆరోగ్య రంగంలో కొత్త విష్కరణలు వచ్చాయి. ఆరోగ్య రంగంలో పెనుమార్పులకు డబుల్ ఇంజిన్ సర్కారే కారణం.

## కీలక ప్రాజెక్టులపై కేంద్రమంత్రి జేపీ నడ్డాతో చంద్రబాబు చర్చలు

- చంద్రబాబు--జేపీ నడ్డా కీలక భేటీ
- రాష్ట్ర అభివృద్ధిపై చర్చలు
- కీలక ప్రాజెక్టులపై సమీక్ష
- కేంద్ర--రాష్ట్ర సమన్వయంపై చర్చ
- క్రిటికల్ కేర్ బ్లాక్ ప్రారంభం



మిగతాది 2లో

# సంపాదకీయం

## జన జీవితాలలో కన్పించని జీడీపీ వృద్ధి

జనులు జీడీపీ అంకెలను భుజిస్తారా? అని ఒక విజ్ఞుడు ప్రశ్నించాడు. ఆ ప్రశ్న ఒక వ్యంగ్య ఛలోక్తి. నిజమే. ప్రజలు ఆహారాన్ని తింటారు, వస్త్రాలను ధరిస్తారు, పాదరక్షలు వేసుకుంటారు, తమ పిల్లలను బడికి పంపుతారు, వ్యాధుల నుంచి విముక్తికి ఔషధాలు కొనుక్కుంటారు, మొబైల్ ఫోన్స్ ఉపయోగిస్తారు. వీటితో పాటు టెలివిజన్ కార్యక్రమాలను వీక్షిస్తారు, సామాజిక మాధ్యమాల్లో పోస్టులను చదవడంలో నిమగ్నమవుతారు, భద్రమైన జీవనం, సంతోషదాయక జీవితాన్ని కోరుకుంటారు-- ఇవన్నీ వ్యక్తుల వినియోగాలు. ఈ మొత్తం వినియోగాల విలువ ఎంత? ప్రభుత్వం విధించే, ఇచ్చే రాయితీలను పరిగణనలోకి తీసుకున్న తరువాత వినియోగం (కన్సంప్షన్), మదుపు (ఇన్వెస్ట్‌మెంట్), ప్రభుత్వ వ్యయం (గవర్నమెంట్ స్పెండింగ్), నికర ఎగుమతులు (ఎక్స్--ఎమ్) మొత్తమే స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ). ఆర్థిక వ్యవస్థ ఆరోగ్యాన్ని కొలవడానికి జీడీపీ వృద్ధిరేటు చాలా ముఖ్యం.

2026--27 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి (ఏప్రిల్ నుంచి జూన్ వరకు) జీడీపీ అంకెలను గణాంకాల, కార్యక్రమాల అమలు మంత్రిత్వశాఖ ఇటీవల విడుదల చేసింది. 2025--26 ఆర్థిక సంవత్సర మొదటిత్రైమాసికంతో పోలిస్తే జీడీపీ వృద్ధిరేటు నామమాత్ర (ప్రస్తుత) ధరల ప్రకారం 10.3 శాతంగాను, స్థిర ధరల ప్రకారం 7.8 శాతంగాను నమోదయింది. ఈ గణాంకాల పట్ల ప్రభుత్వ ఆర్థికవేత్తలు ఎనలేని సంతృప్తి, ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు. సంశయగ్రస్తులూ తక్కువేవీ కాదు. వీరు అనేక ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. జీడీపీ గణాంకాల విశ్వసనీయతపై ప్రస్తుతం ఒక తీవ్ర చర్చ నడుస్తోంది. ఫెడరల్ పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే ‘ఒక దేశం, ఒకే ఎన్నిక’ ప్రతిపాదనపై కంటే జీడీపీ అంకెలు, వాటి పెరుగుదల ప్రయోజనాలు ప్రజల జీవితాల్లో ప్రతిబింబిస్తున్నాయా అన్న విషయమై చర్చించడం మంచిది.

గణాంకాల, కార్యక్రమాల అమలు మంత్రిత్వశాఖ వెల్లడించిన జీడీపీ అంకెలు సరైనవని భావిద్దాం. రెండు భిన్న ఆధార సంవత్సరాల (బేస్ ఇయర్స్) ప్రాతిపదికన నామమాత్ర జీడీపీ, వాస్తవ జీడీపీ సంయుక్త వార్షిక వృద్ధిరేటు (కాంపౌండెడ్ యాన్యువల్ గ్రోత్ రేట్-- సీఏజీఆర్) ఇలా ఉంది: సంవత్సరం ఎదుట బ్రాకెట్‌లోని మొదటి సంఖ్య ప్రస్తుత ధరల ప్రకారం నామమాత్ర జీడీపీని, రెండో సంఖ్య స్థిర ధరల ప్రకారం వాస్తవ జీడీపీని లక్షల కోట్ల రూపాయల్లో సూచిస్తుంది: ఆర్థిక సంవత్సరం 2022--23: (268.90, 161.65); 2023--24: (301.23, 176.51); 2024--25: (330.68, 187.97); 2025--26: (357.14, 201.90).

సీఏజీఆర్: నామమాత్ర జీడీపీకి 9.92శాతం; వాస్తవ జీడీపీకి 7.69శాతం.

ఆధార సంవత్సరం 2022--23 ప్రాతిపదికన జీడీపీ అంకెలు ఇలా ఉన్నాయి: ఆర్థిక సంవత్సరం 2022--23: (261.77, 261.77); 2023--24: (290.73, 280.94); 2024--25: (317.99, 301.15); 2025--26: (345.37, 324.70).

సీఏజీఆర్: నామమాత్ర జీడీపీకి 9.68శాతం; వాస్తవ జీడీపీకి 7.45శాతం.

కొత్త ఆధార సంవత్సరం ప్రాతిపదికన 2026--27 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో నామమాత్ర జీడీపీ 88.26 లక్షల కోట్లు కాగా వాస్తవ జీడీపీ 81.36 లక్షల కోట్లు.

2025--26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో కంటే ప్రస్తుత ఆర్థిక సంవత్సర మొదటి త్రైమాసికంలో పెరుగుదల నామమాత్ర జీడీపీ 10.33శాతం, వాస్తవ జీడీపీ 7.82శాతం.

పరిగణనలోకి తీసుకున్న నాలుగు ఆర్థిక సంవత్సరాలకు గాను సీఏజీఆర్ పాత, కొత్త ఆధార సంవత్సరాల ప్రాతిపదికన ఇంచుమించు ఒకే విధంగా ఉండడం గమనార్హం. 2026--27 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో వృద్ధిరేటు స్వల్పస్థాయిలో మాత్రమే అధికంగా ఉన్నది. దీన్నిబట్టి దేశ ఆర్థిక వ్యవస్థ స్థితిగతుల గురించి మనం ఎటువంటి అభిప్రాయానికి రావచ్చు? ఇదీ నా అభిప్రాయం: 2026--27లో భారత ఆర్థిక వ్యవస్థ దశ దిశ మారలేదు. దాని పురోగమనం వేగం పుంజుకోలేదు. మరి ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడానికి నిజంగా ఏమైనా ఉందా? ఏమీలేదు.

పాత ఆధార సంవత్సరం ధరల ప్రాతిపదికన అంచనాలలో స్థిర ధరల్లో జీడీపీ, నామమాత్ర ధరల్లో జీడీపీతో పోలిస్తే చాలా నిరుత్సాహకరంగా ఉన్నది. అయితే కొత్త ఆధారసంవత్సరం ధరల ప్రాతిపదికన అంచనాలలో అలా లేదు. ఎందుకని? ఆ వ్యత్యాసం చాలా చికాకుపరచడం లేదూ? అదలా ఉంచితే అంకెల్లో ఘనంగా ఉన్న జీడీపీ వృద్ధిరేటు సామాన్య ప్రజల జీవితాల్లో అంతే ఉజ్వలంగా ప్రతిబింబిస్తున్నదా? ఉద్యోగాల సృష్టి, వేతనాల పెరుగుదల, వినియోగం పరిమాణం, వ్యాపార వాణిజ్యాలు, పెట్టుబడులు మొదలైన విషయాలలో ఆ వృద్ధి ఎలా కనిపిస్తోంది? కొన్ని ప్రాసంగిక ప్రశ్నలు:

15 నుంచి 29 సంవత్సరాల వయసు యువజనులలో నిరుద్యోగిత రేటు అధిక స్థాయిలో 16.2శాతం మేరకు ఎందుకు ఉన్నది? 29 నుంచి 34 సంవత్సరాల వయసులో ఉన్న పట్టభద్రులలో నిరుద్యోగిత రేటు తరచూ 40 నుంచి 45శాతం దాకా ఉంటోంది. కారణమేమిటి? నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం-- 15 నుంచి 29 సంవత్సరాల వయసులో ఉన్న 8.7 కోట్ల మంది యువజనులు అటు ఉద్యోగంలో గానీ, ఇటు విద్యాభ్యాసం, వృత్తిపరమైన శిక్షణలో గానీ లేరు. ఎందుకని?; వాస్తవ వేతనాల పెరుగుదల చాలా నిరుత్సాహకరంగా ఉన్నది. రోజువారీ కూలీలు, వేతన ఉద్యోగులు, స్వయం ఉపాధి కార్మికులకు ఆ వాస్తవ వేతనాల పెరుగుదల వరుసగా (--) 5.5, 1.7, 3.3 శాతంగా మాత్రమే ఉంది. దేశ కార్మికశక్తిలో రోజువారీ కూలీలు 20శాతంగా ఉన్నారు. వాస్తవ వేతనాల పెరుగుదల అంత ప్రతికూలంగా ఉన్నప్పుడు కాయకష్టంపై బతుకుతున్న కోట్లాది శ్రామికుల జీవితాలలో పండుగలు ఎలా పరిమళిస్తాయి?

నికర ఎఫ్‌డీఐ (విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు) చాలా తక్కువగా ఎందుకు ఉన్నాయి? ఎఫ్‌సీఎన్‌ఆర్ (ఫారిన్ కరెన్సీ నాన్ రెసిడెంట్-- ప్రవాస భారతీయుల కోసం

## ఎంత బుకాయించినా చేసిన తప్పు నుంచి తప్పించుకోలేరు:

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తాము అడిగిన ఏ ప్రశ్నకూ మంత్రి పొంగులేటి సమాధానం చెప్పలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. నిషేధిత భూముల అంశంపై అసెంబ్లీలో స్పష్టత వస్తుందని అందరూ భావించారని, కానీ నిరాశే మిగిలిందని వ్యాఖ్యానించారు. తమను సస్పెండ్ చేసి.. పొంగులేటి అబద్ధాల ప్రవాహం పారించారని విమర్శించారు. తాము సభలో ఉంటే.. అవినీతి, కుంభకోణాలు బయటపెడతామన్న కారణంతోనే సస్పెండ్ చేశారన్నారు. భాజపా, బీఆర్‌ఎస్ ఒకటే అని చెప్పే చిల్లర ప్రయత్నం చేశారని తెలిపారు. “22ఏలో ఎన్ని ఎకరాలు పెట్టారో చెప్పాలని కోరితే పొంగులేటి నుంచి సమాధానం లేదు. 22ఏ అంశంపై ప్రశ్నించినందుకే నాపై వ్యక్తిగత దాడి చేశారు. తప్పుడు జాబితా అప్‌లోడ్ చేశామని చెప్పారు. తప్పు ఒప్పుకొని పొంగులేటి క్షమాపణలు చెబుతారని ఆశించాం. క్షమాపణ చెప్పకుండా మాపై ఎదురుదాడి చేసే ప్రయత్నం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇంటిని 22ఏ నుంచి రాత్రికి రాత్రి తొలగించారు. పేదల ఆస్తులపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు. మంత్రి పొంగులేటి అబద్ధాలు, అర్ధ సత్యాలు చెప్పారు. మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలపై పొంగులేటి బుకాయించే ప్రయత్నం చేశారు. ఎంత బుకాయించినా చేసిన తప్పు నుంచి తప్పించుకోలేరు. గతంలోనే నిషేధిత జాబితాలో ఉంటే మా హయాంలో రిజిస్ట్రేషన్లు ఎలా జరిగాయి? గతంలో ఉన్న సమస్య అయితే పొరపాటు జరిగిందని సారీ ఎందుకు చెప్పారు?

నాదర్‌గుల్, వట్టినాగులపల్లి, ఖాజాగూడ, అబ్దుల్లాపూర్‌మెట్ భూముల అంశంపై పొంగులేటి ఎందుకు మాట్లాడలేదు? తన తప్పులు కప్పిపుచ్చుకునేందుకు నాపై ఎదురుదాడి చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మా మామ ఎక్స్‌సర్వీస్‌మెన్ నుంచి భూమి కొన్నారు. మా మామ కొన్న భూమి ఎకరా రూ.15 కోట్లు అన్నారు. ఎకరా రూ.15 కోట్లు కదా.. మాకు రూ.50 లక్షలు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసుకోండి. తప్పులు జరిగి ఉంటే.. మూడేళ్లుగా ఎందుకు చర్యలు తీసుకోలేదు. కాంగ్రెస్ అవినీతి బయటపెట్టినందుకే.. నాపై బురద జల్లుతున్నారు. భూభారతిలో రెండు తప్పులు జరిగినట్లు పొంగులేటి ఒప్పుకొన్నారు. భూభారతి అంత సీల్ ప్రూఫ్ ఉంటే సమస్య ఎలా వచ్చింది? అసైన్డ్ పట్టా భూములు తెలియకుండానే రిజిస్ట్రేషన్ అవుతున్నట్లు అంగీకరించారు. యజమానులకు తెలియకుండా 9,200 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ అయినట్లు మా దగ్గర సమాచారం ఉంది. నిషేధిత జాబితా నుంచి ఎప్పటిలోగా తొలగిస్తారన్నది ప్రజలకు చెప్పాలి” అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## 19న శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల డిసెంబర్ కోటా విడుదల



తిరుమల: డిసెంబర్ నెలకు సంబంధించి తిరుమల శ్రీవారి ఆర్జిత సేవలైన (ాతీఅఋుతీఅ ాతీయఙ్టు ావఋు అఎెవం) సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవల కోటాను ఈ నెల 19న ఉదయం 10 గంటలకు తితిదే (ఋణ) ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ రిజిస్ట్రేషన్ కోసం 21న ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. డిప్‌లో ఎంపికైన భక్తులు 21 నుంచి 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోపు సొమ్ము చెల్లిస్తే టికెట్లు మంజూరవుతాయి.

కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ, పుష్పయాగం టికెట్లను ఈ నెల 22న ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటా మధ్యాహ్నం 3 గంటలకు తితిదే ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

ఈ నెల 23న ఉదయం 10 గంటలకు అంగ ప్రదక్షిణం టోకెన్ల కోటాను విడుదల చేస్తారు. ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు బ్రేక్ దర్శనం కోటా విడుదల చేస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు, దివ్యాంగులకు ఉచిత ప్రత్యేక ప్రవేశ దర్శన టోకెన్ల కోటాను విడుదల చేస్తారు.

ఈ నెల 24న ఉదయం 10 గంటలకు డిసెంబర్ నెల ప్రత్యేక ప్రవేశదర్శనం రూ.300 టికెట్ల కోటాను విడుదల చేస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు తిరుమల, తిరుపతిలో అద్దె గదుల బుకింగ్ కోటా విడుదలవుతుంది. భక్తులు https://ttdevasthanams.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా టికెట్లు బుక్ చేసుకోవాలని తితిదే సూచించింది.

శ్రీవారి బ్రహ్మోత్సవాలు.. చంద్రబాబుకు ఆహ్వానం

తిరుమల శ్రీవారి సాలకట్ల, నవరాత్రి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని సీఎం చంద్రబాబును తితిదే ఆహ్వానించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి నివాసంలో తితిదే బోర్డు ఛైర్మన్ బీఆర్ నాయుడు, బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, పనబాక లక్ష్మి, జానకిదేవి, తితిదే ఈవో ముద్దాడ రవిచంద్ర తదితరులు సీఎంను కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ సందర్భంగా తితిదే వేద పండితులు సీఎంకు వేదాశీర్వచనం అందించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు చేపడుతున్న ఏర్పాట్లను, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, భద్రతా చర్యలు తదితర అంశాలపై చంద్రబాబు వారితో చర్చించారు.

## లాల్‌బాగ్‌చా ప్రసాద వ్యర్థాలు.. ఆ ఆస్పత్రులకు వెలుగునిస్తాయి..!

మొదటిపేజీ తరువాయి

లాల్‌బాగ్‌చా రాజా సార్వజనిక్ గణేశోత్సవ్ మండలికి చెందిన సామూహిక వంటశాల నుంచి వచ్చే ఆహార, ప్రసాద వ్యర్థాలను సేకరించి.. స్థానిక నాయర్, కస్తూర్బా, జీటీబీ, సియాన్ ఆస్పత్రులలోని బయోమీథేనేషన్ ప్లాంట్‌లకు తరలించనున్నారు. ఈ వ్యర్థాల నుంచి దాదాపు 7,744 యూనిట్ల పునరుత్పాదక విద్యుత్‌ను ఉత్పత్తి చేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ విద్యుత్‌ను నాలుగు ఆస్పత్రులలోని ఇన్‌పేషెంట్ వార్డులు, కారిడార్లలో లైటింగ్ కోసం వినియోగించనున్నట్లు తెలిపారు.

ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల రీసైకిల్..

కృత్రిమ నిమజ్జన చెరువులు, తాత్కాలిక ట్యాంకులు, ఇతర జలాశయాలలో నిమజ్జనం చేసిన ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (గ్రుశీ) వినాయక విగ్రహాలను మొట్టమొదటిసారిగా బీఎంసీ రీసైకిల్ చేయనుంది. ఈ విగ్రహాలను వెలికితీయడం, రీసైకిల్ చేయడం కోసం ఏర్పాట్లు చేస్తోంది. బాంబే హైకోర్టు ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ ప్రక్రియను నిమజ్జనం జరిగిన 24 గంటలలోపు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. వాటి నుంచి వచ్చిన వ్యర్థ పదార్థాలను విగ్రహాల తయారీ, ప్లాస్టర్ బోర్డులు, సిరామిక్స్, ఇటుకలు, సిమెంట్ పరిశ్రమలలో ఫిల్లర్ మెటీరియల్‌గా తిరిగి ఉపయోగించే అవకాశం ఉంది.

## కీలక ప్రాజెక్టులపై కేంద్రమంత్రి జేపీ నడ్డాతో చంద్రబాబు చర్చలు

మొదటిపేజీ తరువాయి

అమరావతి: రాష్ట్ర అభివృద్ధి, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా కీలక చర్చలు జరిపారు. ఉండవల్లిలోని సీఎం నివాసంలో ఇరువురు నేతలు భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం.. విజయవాడ పాత ఆసుపత్రి వద్ద క్రిటికల్ కేర్ బ్లాక్‌ను కేంద్ర మంత్రి ప్రారంభించారు. 9 సీసీ బ్లాకులు, 12 పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లను వర్చువల్‌గా ప్రారంభించారు. సీఎంతో పాటు రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), స్థానిక ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## 22ఏ మా ప్రభుత్వం తీసుకురాలేదు..

మొదటిపేజీ తరువాయి

రిజిస్ట్రేషన్ సమస్యల కారణంగా భూబాధితులు కోర్టుల చుట్టూ తిరగాల్సి వచ్చిందన్నారు.నిషేధిత భూముల జాబితాను పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని కోర్టు ఆదేశించిందని మంత్రి తెలిపారు. కోర్టు సూచించిన నియమనిబంధనల ప్రకారం కమిటీని ఏర్పాటు చేసి, నిషేధిత జాబితాను పబ్లిక్ డొమైన్‌లో ఉంచామని చెప్పారు.

### కొత్తగా ఏ భూమినీ 22ఏలో చేర్చలేదు

తమ ప్రభుత్వం కొత్తగా ఏ భూమినీ నిషేధిత జాబితాలో చేర్చలేదని పొంగులేటి స్పష్టం చేశారు. గతంలో ఉన్న భూములే ప్రస్తుతం నిషేధిత జాబితాలో ఉన్నాయని తెలిపారు. 22ఏ జాబితాలో పొరపాట్లు జరిగిన విషయం వాస్తవమేనని అంగీకరించిన మంత్రి.. అధికారులు ఉద్దేశపూర్వకంగా గానీ, స్వలాభం కోసం గానీ ఆ తప్పులు చేయలేదన్నారు.జరిగిన పొరపాట్లను ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన పరిష్కరించిందని పొంగులేటి తెలిపారు. మూడు విడతల్లో మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అధికారులతో చర్చలు జరిపామని చెప్పారు. సంబంధిత కాపీలు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని తెలిపారు.

కేవలం రెండు రోజుల్లోనే 22ఏకు సంబంధించిన పొరపాట్లను పరిష్కరించి రిజిస్ట్రేషన్లను తిరిగి ప్రారంభించామని మంత్రి వెల్లడించారు.

### ఫేక్ జీవోలపై ఎఫ్‌ఐఆర్‌లు

ప్రభుత్వం సమస్యను పరిష్కరించిన తర్వాతే ప్రతిపక్షాలు మేల్కొన్నాయని పొంగులేటి విమర్శించారు. ఫేక్ జీవోలను సృష్టించి ప్రజల్లో గందరగోళం సృష్టించారని ఆరోపించారు.నకిలీ జీవోలు సృష్టించిన వారిపై ఇప్పటికే ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేశామని తెలిపారు. ఈ వ్యవహారంలో దళారుల వెనుక ఎవరున్నారో ప్రజలకు తెలుసని పొంగులేటి వ్యాఖ్యానించారు.

## ‘బ్రిక్స్’ ఎవరికీ వ్యతిరేకం కాదు: మోదీ

మొదటిపేజీ తరువాయి

ప్రపంచవ్యాప్తంగా పెరుగుతోన్న సంఘర్షణలకు బ్రిక్స్ దేశాలు పరిష్కారం చూపించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. గ్లోబల్ సౌత్ దేశాలు ఇక నుంచి నిబంధనలు పాటించేవిగానే ఉండకూడదని.. ప్రపంచానికి నియమాలు నిర్దేశించేవిగా ఎదగాలని ఆకాక్షించారు. దిల్లీలోని భారత మండపం వేదికగా జరుగుతోన్న బ్రిక్స్ వార్షిక సదస్సు లో ప్రారంభోపన్యాసం చేసిన ఆయన . ఏఐ, సైబర్ స్పేస్, బయోటెక్నాలజీ రంగాల్లో సభ్యదేశాలు పరస్పరం సహకరించుకోవాలన్నారు. అంతర్జాతీయ స్థాయిలో బ్రిక్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని, అయినప్పటికీ ఇది ఏ ఒక్కరికీ వ్యతిరేకం కాదన్నారు. మోదీ చేసిన ఈ వ్యాఖ్యలు అమెరికాతోపాటు పాశ్చాత్య దేశాలకు ఓ సందేశంగా నిపుణులు భావిస్తున్నారు.

“బ్రిక్స్ ఏర్పాటు చేసి రెండు దశాబ్దాలు పూర్తయ్యింది. ప్రజలకు మనం భరోసా కల్పించాలి. కష్టాల్లో ఉన్నప్పుడు ఉమ్మడి బాధ్యత తీసుకుందాం. ప్రస్తుతం ప్రపంచ పాలనా నిర్మాణం ఓ పిరమిడ్‌లా కనిపిస్తోంది. అధికారం, నిర్ణయాలు తీసుకోవడం అనేది శిఖర భాగంలో కేంద్రీకృతమై ఉండగా.. దిగువన ఉన్న దేశాలు ఆ నిర్ణయాల వల్ల ప్రభావితం అవుతున్నాయి. ఆ నిర్ణయాలను రూపొందించడంలో వీటి పాత్ర పెద్దగా ఉండటం లేదు. ప్రపంచ సంక్షోభాలలో ముందువరుసలో ఉన్న గ్లోబల్ సౌత్.. నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో మాత్రం వెనకబడి ఉంది. ఇకపై ప్రతి సభ్య దేశం భాగస్వామిగా మారి.. గళం వినిపించాలి. ఇందుకోసం చేసే ప్రతి ప్రయత్నం మానవాభివృద్ధి కోసమే ఉండాలి. వచ్చే సదస్సు నాటికి కొత్త సంస్కరణలతో సిద్ధం కావాలి. మరోవైపు ఐరాస భద్రతామండలిలో సంస్కరణలు చేపట్టాలి. ఆలస్యం చేయకూడదు. కాలానికి అనుగుణంగా మార్పులు చేయాల్సిన అవసరం ఉంది. పలు దేశాలకు శాశ్వత సభ్యత్వం కల్పించాలి” అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

## బ్రిక్స్ డిక్లరేషన్‌పై ఏకాభిప్రాయం

మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. కాగా పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా ఇరాన్ , యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మధ్య నెలకొన్న విభేదాలను తొలగించడానికి సభ్య దేశాల ప్రతినిధులు కృషి చేస్తున్నారు. ఈ మేరకు చర్చలు జరుగుతున్నాయి. అనంతరం బ్రిక్స్ దేశాల అధినేతలు ఏకాభిప్రాయ ప్రకటనను ఆమోదించే అవకాశం ఉంది.

బ్రిక్స్ అధినేతలు దేశాల మధ్య ఆర్థిక సహకారం, ఇంధనం, ఆహార భద్రత, సాంకేతికత, ప్రపంచ సంస్థల్లో సంస్కరణలు వంటి విషయాలపై చర్చలు జరిగే అవకాశం ఉంది. అమెరికా డాలర్ (ఖా ఎశీశ్రీశ్రీఖతీ)పై ఆధారపడటాన్ని తగ్గించి, వాణిజ్యం సహా ఇతర చెల్లింపులలో తమ సొంత కరెన్సీల వాడకాన్ని పెంచడాన్ని ప్రోత్సహించడంపైనా సభ్యదేశాలు దృష్టిపెట్టనున్నాయి. ప్రపంచ దేశాలపై అమెరికా ఆధిపత్యాన్ని తగ్గించడానికి.. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడానికి బ్రిక్స్ కీలకమైన సాధనమని చైనా, రష్యా భావిస్తున్నాయి.

హైదరాబాద్: నగరాన్ని బ్లూ సిటీ, గ్రీన్ సిటీగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. కోర్ అర్బన్ రీజియన్ ఇంటిగ్రేటెడ్ గవర్నెన్స్ బిల్లును తెలంగాణ శాసనసభ(ంవశ్రీఖఅస్త్రుఋఖ ాంంవఎఎశ్రీఎ)లో మంత్రి శ్రీధర్‌బాబు ప్రవేశపెట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో రవాణా కోసం కాంప్రిహెన్సివ్ మొబిలిటీ ప్లాన్ చేశామని తెలిపారు. హైదరాబాద్ విస్తరణ పెద్దఎత్తున జరుగుతోందని, రాబోయే 30 ఏళ్ల అవసరాల దృష్ట్యా మరింత సమర్థంగా పాలన కోసం క్యూర్ చట్టం రూపొందించామని చెప్పారు.

“మూసీ పునరుజ్జీవం తొలిదశకు రూ.7,345.12 కోట్లతో అనుమతులు ఇచ్చాం. 20 టీఎంసీల గోదావరి జలాలు తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టాం. జీహెచ్ఎంసీని ట్రై కార్పొరేషన్లుగా విభజించుకున్నాం. అన్ని సంస్థలు సమన్వయంతో పనిచేసేలా చట్టబద్ధ వ్యవస్థను రూపొందించాం. సీఎం అధ్యక్షతన క్యూర్ అత్యున్నత పాలకమండలిని ఏర్పాటుచేస్తున్నాం. మహానగరపాలిక చట్టంలో సెక్షన్లు తగ్గించే ప్రణాళిక. మురుగునీటిని శుద్ధి చేసి చెట్ల పెంపకం, కాలుష్య నివారణకు వాడాలని ప్రభుత్వ యోచన. తెలంగాణ రైజింగ్ 2047 పాలసీ రూపొందించుకుని ముందుకెళ్తున్నాం. 2034 నాటికి ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రపంచ నగరాలతో పోటీపడే స్థాయికి హైదరాబాద్ ఎదగాలి. పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షించే స్థాయికి మనం చేరుకోవాలి. హైదరాబాద్ గత వైభవాన్ని కాపాడుకుంటూ భవిష్యత్ అవసరాలకు సిద్ధం చేయాలి” అని మంత్రి తెలిపారు.

తెలంగాణ ప్రజా విశ్వాసం నిబంధనల సవరణ చట్టం బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో చిన్నపాటి సాంకేతికపరమైన 400 రకాల నేరాలను.. నేరపూరిత పరిధి నుంచి తొలగించాలని మంత్రి శ్రీధర్‌బాబు సభలో బిల్లు ప్రవేశపెట్టారు. ఈ చట్టం ద్వారా వ్యాపార నిర్వహణ మరింత సులభతరమవుతుందని తెలిపారు. చాలా కేసుల్లో చిన్న వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. కేంద్రం తీసుకొచ్చిన ఈ చట్టం అందరికీ ఉపయోగపడాలని ఆలోచిస్తున్నామని చెప్పారు. ఈ చట్టాలకు సంబంధించి కలెక్టర్లు, వ్యాపారులకు అవగాహన కల్పిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టంచేశారు.

## ఆరోగ్య రంగాన్ని మరింత పటిష్టం చేస్తాం.. పేదల ఖర్చు తగ్గిస్తాం: సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

2047 నాటికి ప్రపంచంలోనే మన దేశం ప్రథమ స్థానంలో ఉండాలి” అని సీఎం అన్నారు. ఏపీలో రూ.1,271 కోట్లతో 24 క్రిటికల్ బ్లాకులు, 25 ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌లు, 33 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు నిర్మించబోతున్నామని కేంద్రమంత్రి జేపీ నడ్డా (జీూ చీఋఎఋ)తెలిపారు. క్రిటికల్ కేర్ బ్లాక్‌ను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో కేంద్రమంత్రి మాట్లాడారు. చంద్రబాబుతో కలిసి క్రిటికల్ కేర్ బ్లాక్‌లు, ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌లు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. “గత దశాబ్ద కాలంగా దేశంలో ఎన్నో ఆరోగ్య విధానాలు తీసుకొచ్చాం. ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేసే ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నందుకు గర్విస్తున్నా. ఆరోగ్య మౌలిక సదుపాయాల కల్పనలో ఇదో ముందడుగు. ఇలాంటి కార్యక్రమాల రూపకల్పనలో కీలకపాత్ర పోషించిన చంద్రబాబుకు అభినందనలు. కొవిడ్ తర్వాత ఆరోగ్య వ్యవస్థలను పటిష్టం చేయడంపై మోదీ దృష్టి సారించారు. వచ్చే ఐదేళ్లలో రూ.64వేల కోట్లతో ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేయబోతున్నాం. వంటగదే ఫార్మసీ, ఆహారమే ఔషధమని చంద్రబాబు తరచూ చెబుతారు.. అది అక్షరాలా నిజం” అని జేపీ నడ్డా పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని చిన్ని, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## గిట్టుబాటు ధర లేకపోతే.. ప్రభుత్వం అండగా నిలుస్తోంది: అచ్చెన్నాయుడు

మొదటిపేజీ తరువాయి



కూటమి ప్రభుత్వం 2025-26లో వివిధ పంటలకు ధరల రక్షణ కోసం రూ.800 కోట్ల వరకు ఖర్చు చేసిందని తెలిపారు. పొగాకు కోసం రూ.271 కోట్లు, మామిడికి రూ.261 కోట్లు, ఉల్లికి రూ.125 కోట్లు, కోకోకు రూ.14 కోట్లు, టమాటాకు రూ.12 కోట్లు చొప్పున సాయం అందించామని చెప్పారు. తోతాపురి మామిడి ధరలు పడిపోవడంతో కిలోకు రూ.4 చొప్పున ధర లోటు భర్తీ చేశామని, 7.03 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తికి రైతులకు ప్రయోజనం కల్పించామని వివరించారు. ఆఫ్-స్టైల్, లో-గ్రేడ్ పొగాకు రైతులకు కిలోకు రూ.10 ప్రోత్సాహకం అందించామని గుర్తుచేశారు.

# బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరిన యువత

# కార్యకర్తలు మాధవరం కృష్ణారావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 13**

కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో, శనివారం నాడు శేర్లింగంపల్లి నియోజకవర్గాము మియాపూర్ కి చెందిన అట్టేపల్లి రామ ప్రభు ఆధ్వర్యంలో పలువురు యువత బిఆర్ఎస్ పార్టీలో చేరారు ..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కుంటుపడిందని ప్రజలు ఆర్థిక ఇబ్బందులతో చాలా అవస్థలు పడుతున్నారని..



అంతే కాకుండా కేసీఆర్ ప్రారంభించిన అనేక సంక్షేమ పథకాలకు గండి కొట్టి ప్రజల జీవన ప్రమాణాలు స్థితిగతులు నేడు అధ్వాన్న స్థితిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.. మళ్లీ తిరిగి కెసిఆర్ అధికారం లోకి వచ్చి ప్రజలు సుభిక్షంగా ఉంటారని ఆకాంక్షతో బిఆర్ఎస్ పార్టీలో చేరామని అన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు సీనియర్ నాయకులు కలిదిండి రోజా, గంగాధర్, అట్టేపల్లి పురుషోత్తం, అట్టేపల్లి శ్రీరాములు, అట్టేపల్లి దయాకర్, బాబ్జీ, కృష్ణ, వీర రమేష్, తంగెళ్ల శ్రీనివాస్, యెడ్ల హరినాథ్, నాగిశెట్టి వినీత్, అట్టేపల్లి ప్రశాంత్, అడప అజయ్, శ్రీనివాస్ గౌడ్, హనీఫ్, ఎం. గంగాధర్, ఎ. దేవేందర్, ఎం. సాయి కుమార్ గౌడ్, కె. శ్రీను, కె. రాజు, టి. ప్రదీప్, సత్తి, చిన్న, నవీన్, తరుణ్, గన్నీ, పండు. తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో రికార్డులు సరిగా లేవంటూ అసహనం

**--ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు సేవలు అందుబాటులో ఉండాలంటూ ఆదేశం**

**--ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశం**

**--ఆకస్మిక తనిఖీల్లో జిల్లా కలెక్టర్ హైమావతి ఆదేశాలు**

**జన సముద్రం న్యూస్ కోహెడ సెప్టెంబర్ 12 : (కోహెడ ప్రసాదరావు)**





సిద్దిపేట జిల్లా కోహెడ బెజ్జంకి మండలాల్లో శనివారం జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు.

బెజ్జంకి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్, ఓపి రిజిస్టర్ తనిఖీ చేశారు. మెడికల్ ఆఫీసర్ నుండి కిందిస్థాయి సిబ్బంది వరకు సమయ వేళలు పాటిస్తున్నారా అని ఆరా తీశారు. 24/7 ఆసుపత్రి కావున రోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బంది ఆదేశించారు. సీజనల్ వ్యాధులకు సంబంధించి మలేరియా, డెంగ్యూ కేసులు వివరాలను ఏఎన్ఎం, సూపర్ వైజర్లతో ఆరా తీశారు. ప్రతివారం నిర్వహించే శానిటేషన్ డ్రైవ్ లో తప్పనిసరిగా పాల్గొని ప్రజలకు సీజనల్ వ్యాధులకు గురికాకుండా అవగాహన కల్పించాలని ఆదేశించారు.

బెజ్జంకి మండలంలోని తెలంగాణ మెడల్ స్కూల్-బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి, మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని, ప్రతి వంటకం విద్యార్థులకు సరిపోయే విధంగా రుచికరంగా వండి విద్యార్థులకు పెట్టే విధంగా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. స్టాక్ రిజిస్టర్, ఇతర రిజిస్టర్లు తనిఖీ చేస్తూ అసహనం వ్యక్తం చేశారు. వసతి గృహంలో విద్యార్థుల హాజరు ప్రకారమే ప్రతిదీ రాయాలని ఇష్టానుసారంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. రిజిస్టర్ మైంటైన్ చేయడంలో పలు సూచనలు చేశారు.

కోహెడ మండలంలో తంగళ్ల పల్లి గ్రామ శివారులో దాదాపు 23 ఎకరాల విస్తీర్ణంలో 200 కోట్లతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ పనులను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

నిర్మాణ ప్రాంతం మొత్తం కలియ తిరిగారు. 23 ఎకరాల్లో అతి పెద్ద విద్యాసంస్థ నిర్మాణం కావున మంచి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణిత కాల వ్యవధిలో యుద్ద ప్రతిపాదకన పూర్తి చెయ్యాలని ఈడబ్ల్యూఐడిసి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అధునాతన సాంకేతిక విధానంలో మై-వన్ టెక్నాలజీ తో ఎలాంటి ఇటుకలు వాడకుండా ఈ కాంప్లెక్స్ ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. చుట్టూ కొండల నడుమ పచ్చని చెట్ల మద్య నిర్మితమవుతున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ రాష్ట్రంలో ఒక రోల్ మెడల్ గా నిలుస్తుందని తెలిపారు.

# గౌతమ్ నగర్‌పై 'హస్తం' గురి..

# మైనంపల్లి మాస్టర్ ప్లాన్!

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 11**

గౌతమ్ నగర్: మల్కాజిగిరి మున్సిపల్ సర్కిల్ పరిధిలోని గౌతమ్ నగర్ డివిజన్‌పై కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి సారించినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. రానున్న కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం.

గౌతమ్ నగర్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలనే లక్ష్యంతో డివిజన్‌లో ప్రభావం ఉన్న నాయకులు, వ్యాపారవేత్తలు, సీనియర్ నేతలతో మంతనాలు కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో గౌతమ్ నగర్‌కు చెందిన ఠాగూర్ అరుణ్ సింగ్తో పాటు పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.



**'అవకాశమిస్తే గెలిచి కానుకగా ఇస్తా'**

కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పిస్తే గౌతమ్ నగర్ డివిజన్ నుంచి పోటీ చేసి విజయం సాధించి, ఆ విజయాన్ని మైనంపల్లి హనుమంతరావుకు కానుకగా అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఠాగూర్ అరుణ్ సింగ్ తన సన్నిహితుల వద్ద పేర్కొన్నట్లు సమాచారం. దీంతో గౌతమ్ నగర్ డివిజన్‌లో రాబోయే ఎన్నికలపై రాజకీయ ఆసక్తి మరింత పెరిగింది.

**కాంగ్రెస్ పాలనపై ప్రశంసలు**

మంగళవారం తన కార్యాలయంలో నిర్వహించిన సన్నిహితుల సమావేశంలో అరుణ్ సింగ్ కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై ప్రశంసలు కురిపించినట్లు తెలిసింది. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల ద్వారా అన్ని వర్గాల ప్రజలు ప్రయోజనం పొందుతున్నారని ఆయన పేర్కొన్నట్లు సమాచారం.

మల్కాజిగిరి నియోజకవర్గంలో దశాబ్దాలుగా కొనసాగుతున్న పలు దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి మైనంపల్లి హనుమంతరావు విశేషంగా కృషి చేశారని అరుణ్ సింగ్ పేర్కొన్నట్లు తెలిసింది. గౌతమ్ నగర్, మిర్జాల్‌గూడ డివిజన్ల పరిధిలో మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన వ్యాఖ్యానించినట్లు సమాచారం.

గౌతమ్ నగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి జరుగుతున్న ప్రయత్నాలు, రాబోయే కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ సమీకరణాలను ఏ మేరకు ప్రభావితం చేస్తాయన్నది ఆసక్తికరంగా మారింది.

# రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మనందరెడ్డి మాటకు కట్టుబడి ఉండబట్టే మీ ఆటలు సాగుతున్నాయి

**అసత్య ప్రచారాలు చేస్తూ అవమానకరంగా అవహేళనగా మాట్లాడితే వదిలిపెట్టే సమస్య లేదు తాటతీస్తాం**

**మీకు చేతనైతే అభివృద్ధిపై ముఖాముఖి తేల్చుకుందాం రండి**

**మీ హయాంలో ప్రశాంతంగా ఫంక్షన్లు చేసుకున్నది లేదు, గణేష్ మండపాలు పెట్టుకున్నది లేదు**

**కారంపూడి మండల టిడిపి నాయకులు హెచ్చరిక**

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, సెప్టెంబర్ 12;**

పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని తెలుగుదేశం కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అభివృద్ధి ధ్యేయంగా ప్రజాక్షేమమే లక్ష్యంగా నిరంతరం ప్రజాసేవకై అంకితంభావంతో పనిచేస్తున్న మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మనందరెడ్డి గురించి అసత్య ప్రచారాలు చేస్తూ అతనిపై లేనిపోని నిందలు మోపుతూ అవహేళన అవమానకరంగా మాట్లాడిన వైసిపి నాయకులకి కార్యకర్తలకి ఒకటే చెప్తున్నాం, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాచర్ల శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మనందరెడ్డి ఆదేశాల మేరకే వారి మాటకు కట్టుబడి ఉన్నాం కాబట్టే, అభివృద్ధి తప్ప గొడవలు కానీ మరి ఇతర చర్యలకు గాని పూనుకోవట్లేదు. అలాంటి వారిపై అసత్య ప్రచారాలు అవమానకరమైన హేళనగా మాట్లాడి అది చేస్తాము, ఇది చేస్తాము అంటే చూస్తూ ఊరుకోం. ఎవరు ఎంతవరకు పరిమితిగా మాట్లాడాలో ఎవరు ఎంతవరకు చట్టానికి కట్టుబడి ఉండాలో అంతవరకే చూసుకోండి. ఏది పడితే అది ఇష్టారాజ్యంగా మాట్లాడితే ఇక్కడ ఎవరు చేతులు కట్టుకొని కూర్చోలేదు కూర్చోము. కూడా. తప్పుగా మాట్లాడి ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ఎవరిని వదిలిపెట్టే సమస్యే లేదు. వారి తాటతీస్తామంటూ ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మరియు మండల స్థాయి నాయకులు పలువురు పాల్గొన్నారు.

# విజయ డెయిరీని బలోపేతం చేసి పాడి రైతులకు అండగా నిలుస్తాం

- **పాల సేకరణలో తాత్కాలిక తగ్గుదల..**
- **పాడి రైతులకు ఎలాంటి బకాయిలు లేవు**
- **నాణ్యమైన పాల ఉత్పత్తులు, మార్కెటింగ్‌పై ప్రత్యేక దృష్టి**
- **డిమాండ్ కు సప్లై కు మధ్య ఉన్న వ్యత్యాసం తగ్గిస్తాము**
- **శాసనమండలి లో మంత్రి వాకిటి శ్రీహరి**

విజయ డెయిరీని మరింత బలోపేతం చేసి పాడి రైతులకు అండగా నిలిచేందుకు ప్రజా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య శాఖల మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. శనివారం శాసనమండలిలో విజయ డెయిరీ పాల సేకరణకు సంబంధించిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు.

# ప్రతిభ కనపరిచిన పోలీస్ సిబ్బందిని అభినందించిన సీపీ రష్మీ పెరమాల్

**జనసముద్రం న్యూస్ కోహెడ సెప్టెంబర్ 12: (కోహెడ ప్రసాదరావు)**



ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందిని సీపీ రష్మి పెరుమాళ్ అభినందించారు.

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఈ మేరకు ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ సిబ్బందిని సీపీ అభినందించారు.

శాంతిభద్రతల పరిరక్షణలోను, నేరాల నియంత్రణలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులను, సిబ్బందిని ప్రోత్సహించేందుకు ప్రవేశపెట్టిన 'సీపీ కనెక్ట్' కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా ఇటీవల కోహెడ మండలంలో వరస దొంగతనాలు జరగతుండగా అప్రమత్తతతో వ్యవహరించి చాకచక్యంగా సదరు దొంగలను పట్టుకున్న సిబ్బందిని ప్రోత్సహించడానకి గానూ ఈ మేరకు ప్రశంసా పత్రాలతో పాటు అభినందనలు తెలియజేశారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. గత కొంతకాలంగా కోహెడ మండల పరిధిలో జరుగుతున్న వరుస దొంగతనాలు, ట్రాన్స్ఫార్మర్ కాపర్ వైర్ దొంగతనాలకు ,పాల్పడుతున్న దొంగలను కొట్టుకోవడంలోఅద్భుతమైన ప్రతిభ కనబరిచిన క్రింది పోలీసు సిబ్బందిని సీపీ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేసినారు. ప్రశంస పత్రాలు అలాగే అభినందనలు అందుకున్న వారిలో సీఐ శ్రీధర్, హెడ్ కానిస్టేబుల్ సంపత్, కానిస్టేబుల్ వేణు, హోంగార్డ్ లింగస్వామి లు ఉన్నారు.

# శివ శ్రీ సదానిరంజన్ సిద్ధాంతికి స్వర్ణ నంది పురస్కారం







**ఎల్కతుర్తి సెప్టెంబర్ 12(జనసముద్రం)**

ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ బొగ్గులకుంటలోని సారస్వత పరిషత్‌లో కళానిలయం సాంస్కృతిక సంఘ సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువందనం, ఆత్మీయ సత్కారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కళానిలయం సాంస్కృతిక సంఘ సేవా సంస్థ 26 సంవత్సరాలుగా కళలు, సాహిత్యం, సంస్కృతి, సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పూర్వ మంత్రి శ్రీ సముద్రాల వేణుగోపాలచారి హాజరై పలువురు ప్రముఖులను సత్కరించారు.ఉపాధ్యాయులు, కళాకారులు, సాంస్కృతిక రంగ ప్రముఖులను గౌరవిస్తూ గురువందనం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా శివ శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి (అర్చక పురోహితులు, వాస్తు--జ్యోతిష్య పండితులు)ను సాంస్కృతిక, ఆధ్యాత్మిక రంగాల్లో చేస్తున్న సేవలను గుర్తిస్తూ స్వర్ణ నంది పురస్కారంతో ఘనంగా సత్కరించారు. తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ శ్రీ ఉప్పల శ్రీనివాస్ గుప్త చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందజేశారు.ఆధ్యాత్మిక, ధార్మిక, వాస్తు, జ్యోతిష్య రంగాల్లో సేవలందిస్తూ ప్రజలకు మార్గదర్శకత్వం చేస్తున్న సదానిరంజన్ సిద్ధాంతికి స్వర్ణ నంది పురస్కారం లభించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.ఈ గౌరవం తనకు మరింత బాధ్యతను పెంచిందని, సమాజానికి తన వంతు సేవలను మరింత విస్తృతంగా కొనసాగిస్తానని సదానిరంజన్ సిద్ధాంతి తెలిపారు.కళానిలయం సాంస్కృతిక సంఘ సేవా సంస్థ 26 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న సాంస్కృతిక, సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా వక్తలు ప్రత్యేకంగా ప్రశంసించారు.తనకు స్వర్ణ నంది పురస్కారం అందజేసి ఆత్మీయంగా సత్కరించినందుకు కళానిలయం సాంస్కృతిక సంఘ సంస్థ నిర్వాహకులు, ఏ. సురేందర్ గారికి శివ శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో సాంస్కృతిక, సాహిత్య, ఆధ్యాత్మిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు, కళానిలయం సభ్యులు, ఉపాధ్యాయులు, అభిమానులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొప్పోజు

**సూర్యనారాయణ జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 13 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ రిపోర్టర్ అలవాల రవి**



తెలంగాణ రాష్ట్ర కవులు రైతు సంఘం 2011 కౌలు రైతుల చట్టాన్ని అమలు చేయాలి.

కొప్పోజు సూర్యనారాయణ తెలంగాణ రాష్ట్ర కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

10/9/2026 న హైదరాబాదులో జరిగిన తెలంగాణ రాష్ట్ర కౌలు రైతుల విస్తృత కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక చర్చలు చేయటం జరిగింది. కౌలు రైతులు 2011 చట్టాన్ని అమలు చేయాలని ఎన్నికల సందర్భంగా కౌలు రైతులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, కౌలు రైతులకు బ్యాంకు రుణాలు ఇవ్వాలని. విస్తృత కౌన్సిల్ సమావేశం డిమాండ్ చేసింది అనంతరం జరిగిన నూతన కమిటీ ఎన్నికల్లో కొప్పోజు సూర్యనారాయణ ను రాష్ట్ర కౌలు రైతుల సంఘమునకు ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేయడం జరిగింది. కొప్పోజు సూర్యనారాయణ ఎంపిక కు సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల శ్రీనివాస్, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు ఎల్లావుల రమేష్, రైతు సంఘం నాయకులు మామిడి నరసయ్య జక్కుల రమేష్ తదితరులు అభినందనలు తెలియజేశారు

# ద్వారకాతిరుమలలో ఘనంగా మహా గణపతి ఉత్సవాలు - రేపటి నుండి ప్రారంభం

**10 రోజుల పాటు మహా గణపతి ఉత్సవాలు**

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 12 ద్వారకాతిరుమల**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానానికి ఉపాలయమైన శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామివారి దేవాలయంలో మహా గణపతి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు.ఈ ఉత్సవాలు సెప్టెంబర్ 14 నుండి 23వ తేదీ వరకు 10 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరగనున్నట్లు ఆలయ ఈవో వి. త్రినాథరావు తెలిపారు.ఉత్సవాల్లో భాగంగా సెప్టెంబర్ 23వ తేదీన ప్రత్యేకంగా 'లక్ష్మీ గణపతి హోమం' నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ ఆధ్యాత్మిక వేడుకలకు యావత్ భక్తజనులు పెద్ద సంఖ్యలో విచ్చేసి, స్వామివారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఈవో విజ్ఞప్తి చేశారు.

# పార్టీ ప్రతిష్టను దెబ్బతీయొద్దు

## టీడీపీ నేతల హితవు.. కొమరా వెంకట నరసయ్యకు సవాళ్లు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ సెప్టెంబరు 12 :**

పార్టీలో ఉంటూ టీడీపీ ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యవహరించవద్దని ఆ పార్టీ మండల నేతలు సూచించారు. అందరినీ కలుపుకొని ముందుకు సాగాలని, పార్టీకి మేలు చేసే కార్యక్రమాలు చేపట్టాలని హితవు పలికారు. మాజీ రాష్ట్ర డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య తీరుపై విమర్శలు చేస్తూ శనివారం ఒంటిమిట్టలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు ఆయనపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.





### పార్టీకి మేలు చేసే కార్యక్రమాలు చేయాలి

టీడీపీ మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి మాట్లాడుతూ పార్టీని అప్రతిష్టపాలు చేసే విధంగా వ్యవహరించవద్దన్నారు. పార్టీకి మేలు చేసే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పార్టీలో ఉంటూ అందరినీ కలుపుకుపోయే మనస్తత్వాన్ని అలవర్చుకోవాలని కోరారు.

### కోదండరామాలయం వద్ద ప్రమాణానికి సిద్ధం

టీడీపీ నేత బొబ్బిలి రాయుడు మాట్లాడుతూ కొటేషన్లు తీసుకున్నామని పదేపదే ప్రెస్‌మీట్లలో చెబుతున్నారని, ఎవరు ఏం చేశారో తనకు తెలుసన్నారు. "నీవు టీడీపీలో ఏం చేశావో మాకు తెలుసు. కోదండరామాలయం వద్దకు రా.. ప్రమాణానికి సిద్ధమవుదాం" అని సవాల్ విసిరారు.

### ఎన్నికల్లో ఒక్కసారైనా ప్రచారం చేశావా?

జడ్పీటీసీ ముద్దుకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఒక్కసారైనా తన పక్కన ప్రచారం చేశావా అని ప్రశ్నించారు. టీడీపీని, ఇన్‌చార్జి జగన్మోహన్‌రాజును విమర్శించడం తప్ప ఇంకేమైనా ఉందా అని నిలదీశారు.

పదేపదే విమర్శలు సరికాదు

స్పెషల్ క్లాస్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్, టీడీపీ నేత ఎస్వీ రమణ మాట్లాడుతూ పార్టీని, నాయకులను విమర్శిస్తూ పదేపదే సమావేశాలు నిర్వహించడం సబబు కాదన్నారు. పార్టీ ప్రతిష్టను కాపాడుతూ అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

### సాయిబాబా ఆలయం వద్ద ప్రమాణం చేద్దాం

గ్రామ కమిటీ అధ్యక్షుడు పత్తి సుబ్బరాయుడు మాట్లాడుతూ "నీవు సాయిబాబా భక్తుడివి.. నేను సాయిబాబా ఆలయం వద్దకు వస్తాను. నీవు పెట్టే ప్రెస్‌మీట్లలో ఒక్కటైనా నిజం ఉందా? సాయిబాబా ఆలయం వద్ద ప్రమాణం చేద్దాం.. రా" అని సవాల్ విసిరారు.

స్థానిక ఎన్నికల్లో విజయానికి కృషి చేద్దాం

టీడీపీ ప్రధాన కార్యదర్శి ఆలూరు వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ మీరు ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తామని, కూర్చొని మాట్లాడి చర్చించుకుందామని అన్నారు. అందరినీ కలుపుకొని పోదామని, స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

### అభివృద్ధిని ఓర్వలేక విమర్శలు

ఎంపీటీసీ సుంకేసుల భాష మాట్లాడుతూ రాజంపేట ఇన్‌చార్జి జగన్మోహన్‌రాజు దేవుడిలా వచ్చి రాజంపేట అభివృద్ధికి కృషి చేస్తుంటే ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. నడివీధి గంగమ్మ గుడి వద్ద సమస్య పరిష్కారానికి రాజు ఎంతో కృషి చేశారని, ఆ సమస్య కోసం ఒక్కరోజైనా అక్కడికి వచ్చారా అని ప్రశ్నించారు. అలాంటి మాటలు మాట్లాడవద్దని హితవు పలికారు.

### భారీగా నాయకులు, కార్యకర్తల హాజరు

ఈ సమావేశంలో మండల టీడీపీ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆలూరు వెంకటసుబ్బయ్య, జడ్పీటీసీ ముద్దుకృష్ణారెడ్డి, ఎస్వీ రమణ, బొబ్బిలి రాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షుడు పత్తి సుబ్బరాయుడు, సాలాబాద్ బుజ్జి, నల్గొండ వెంకటసుబ్బారెడ్డిపల్లి వెంకటరెడ్డి, రాజారెడ్డి, ఎంపీటీసీ భాష, శ్రీహరి, చింతగింజల సుబ్రహ్మణ్యం, రోశయ్య, చంద్రమౌళి, ప్రతాపరెడ్డి, ఎల్లయ్య, బాలకృష్ణ, ఉదయ్, వెంకటేశు, శ్రీను, ఐవారయ్య, హత్యవారయ్య, మునీంద్ర, మధు, రామ్మూర్తిరెడ్డి, వినీత్, వెంకటసుబ్బయ్య, రమేష్, నాగరాజు, గఫూర్, నరసింహ, రవిశంకర్, రాజారెడ్డి, రామసుబ్బారెడ్డి, రాజా యాదవ్, శంకర్ రాజా, రాజశేఖర్, జైసింహ, శివ, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. భారీగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# రేపు జరగనున్న పత్రిక మరియు ఎలక్ట్రానిక్ మీడియా సమావేశాన్ని జయప్రదం చెయ్యండి



**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 13 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవి**

సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ లో వర్తక సంఘం కార్యాలయం వద్ద రేపు జరగనున్న పత్రిక మరియు ఎలక్ట్రానిక్ మీడియా సమావేశాన్ని జయప్రదం చేయాలని హుజూర్నగర్ ఎలక్ట్రానిక్ మీడియా తెలిపింది. శనివారం హుజూర్నగర్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం శక్తి న్యూస్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా అన్ని న్యూస్ చానల్స్ ప్రతినిధులు పాల్గొన్నారు. జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ యూనియన్లకు అతీతంగా కలసి పనిచేయాలని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం రేపు వర్తక సంఘం కార్యాలయం వద్ద ఉదయం 10 గంటల కు నిర్వహిస్తున్న పత్రిక మరియు ఎలక్ట్రానిక్ మీడియా సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు దొంతగాని రాజా రమేష్, బోజనపల్లి నాగేశ్వర రావు, త్రిపురం రమేష్ రెడ్డి, పొట్ట లక్ష్మణ్, పాలెల్లి నరేష్, తండు వెంకన్న గౌడ్, తండు నరేష్, లింగం మధు, యరబోలు వెంకట్ రెడ్డి, ఆతుకూరి వెంకటేష్, కాంపాటి సందీప్, రుద్రపంగు శ్యామ్, కొమ్ము మహేష్, పలిశెట్టి నరసింహ నాయుడు, నారప రెడ్డి, వెచ్చ సందీప్, అంజన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వెనకనుంచి ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు వ్యక్తి మృతి






**జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం (సెప్టెంబర్ 11)**

జగిత్యాల జిల్లా ధరూర్ గ్రామంలో ఈ రోజు తెల్లవారుజామున జగిత్యాల వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సునెంబర్ టీ జి 21ఓ0041 వెనకనుంచి డి కొట్ట గా తిరుమల గంగాధర్ మరణించారు ఈరోజు తెల్లవారుజామున తన ఇంటి నుండి సైకిల్ పై మెయిన్ రోడ్డు 563 నేషనల్ హైవే రోడ్డుపై సైకిల్ పై వెళ్తున్న తన తండ్రి తిరుమల గంగాధర్ ఆర్ టి సి బస్ గుద్ధి తల పగిలి మరణించారు అని గంగాధర్ కొడుకు అభిషేక్ తెలిపారు ఈ సందర్భంగా అభిషేక్ మాట్లాడుతూ మేము చిన్నగా టీ స్టాల్ నడుపుకొని బ్రతికే మా తండ్రి మరణించడశీ పట్ల మా కుటుంబం పోషణ కరువాయే పరిస్థితి ఏర్పడింది ప్రభుత్వము ఆదుకోవాలని అభిషేక్ కోరారు మృతునికి ఒక అమ్మాయి ఒక అబ్బాయి భార్య రాధ కలదు బస్సు డ్రైవర్ కత్తి సత్యనారాయణ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మృతుడి భార్య రాధా ప్రభుత్వాన్ని కోరారు

# బాల్యవివాహాలను నిర్మూలించడం సమాజ బాధ్యత : సీనియర్ అడ్వకేట్ గెల్లెపోగు జయానందనరావు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, దుర్గి, సెప్టెంబర్ 12;**

బాల్య వివాహాలను నిర్మూలించటం సమాజ బాధ్యత అని మాచర్ల సీనియర్ అడ్వకేట్ గెల్లెపోగు జయానందరావు అన్నారు

పల్నాడు జిల్లాలో బాల్యవివాహాలు నిర్మూలనను కార్డ్స్ సంస్థ బాలబాట ఆవేర్నెస్ కార్యక్రమాలు ప్రజలను చైతన్య పరచడం నేటి అవసరం అని కార్డ్స్ సంస్థ శనివారం దుర్గి లో ఉపాధి హామీ మీటింగ్ హాల్ నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి దుర్గి బాలబాట ఏ సి ఓ కుక్కమూడి ప్రమీల అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ సదస్సుకు కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్ హాజరై మాట్లాడుతూ.. నిరక్షరాస్యత మూఢనమ్మకాలు అభద్రత భావంతో కొంతమంది బాల్యవివాహాలు జరుగుతున్నాయని ,వాటిని విద్య ద్వారానే నిర్మూలించవచ్చని బాల్యవివాహాలు నిర్మూలన ఏ ఒక్క ప్రభుత్వ శాఖ బాధ్యత కాదని ఆయన అన్నారు . పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మరియు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రభుత్వం చట్ట ప్రకారం 2006 వ సంవత్సరంలో వచ్చిన చట్టం ఆడపిల్లలకు 18 సంవత్సరాలు ,మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండిన వారికి పెండ్లి చేయాలని అలా కాకుండా పెండ్లి చేస్తే బాల్య వివాహాలు కిందకే వస్తాయని అది చట్టరీత్యా నేరమని ఆయన అన్నారు. బాల్య వివాహాలపై కలిగే నష్టాలపై ఆయన అవగాహన కల్పించారు. హ్యూమన్ రైట్స్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు గురజాల అప్పారావు, ఏపీ భవన నిర్మాణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు యరసాని జక్రయ్య, ఎమ్మార్పీఎస్ మాచర్ల నియోజకవర్గం అధ్యక్షులు గేరా మల్లయ్య, కార్డ్స్ సంస్థ బాలబాట ఆర్ సి ఓ పేరుపోగు ప్రసాదరావు, బాల్యవివాహాల నిర్మూలన పై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సరస్వతి కోచింగ్ సెంటర్ మాచర్ల రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మొదటిలో బాలబాట డివోలతో బాలబాట ప్రతిజ్ఞ చేయించారు.

అనంతరం 30 మంది డివోలకు ప్రొవిజన్స్ పంపిణీ చేశారు.







# మట్టి వినాయకుడిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం.. శాప్ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి



**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, సెప్టెంబర్ 12,**

ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గంలో మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి పిలుపునిచ్చారు, వినాయక చవితి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పర్యావరణానికి హాని కలిగించే రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని సూచించారు. మట్టి విగ్రహాల వినియోగంతో ప్రకృతిని కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణహిత వినాయక చవితిని జరుపుకోవాలని ఆమె కోరారు.

# ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి నిర్వహించాలి

## ఒంటిమిట్ట సీఐ వెంకటేశ్వర్లు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ సెప్టెంబరు 12 :**

వినాయక చవితి ఉత్సవాలను మండల ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా నిర్వహించుకోవాలని ఒంటిమిట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు కోరారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎస్సై శ్రీనివాసులుతో కలిసి ఉత్సవాల నిర్వహణపై పలు సూచనలు చేశారు. ముందుగా మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల్లో వినాయక విగ్రహాల ఏర్పాటుకు నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు అనుమతి తీసుకోవాలని సూచించారు. ఉత్సవాలు ఎన్ని రోజులు నిర్వహిస్తారు, నిమజ్జనం ఎప్పుడు, ఎక్కడ చేపడతారనే వివరాలను ముందుగానే పోలీసు శాఖకు తెలియజేయాలన్నారు. వినాయక చవితి ఉత్సవాల్లో డీజేలకు అనుమతి లేదని సీఐ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. కులమతాలకు అతీతంగా గ్రామ ప్రజలందరూ ఐకమత్యంతో పండుగను జరుపుకోవాలని సూచించారు. విగ్రహాల వద్ద భద్రత కోసం నిర్వాహకులు 24 గంటలూ ఇద్దరు చొప్పున అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. వినాయక నిమజ్జనం సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లపై పోలీసు, సంబంధిత శాఖల అధికారులు దృష్టి సాగించామని సీఐ తెలిపారు. నిమజ్జనం నిర్వహించే ప్రాంతాలను ఇప్పటికే పరిశీలించామని , కుడమలూరు, నందలూరు, సిద్ధవటం, పెన్నా నది పరవాహక ప్రాంతాల్లో నిమజ్జనానికి సంబంధించి ఏర్పాట్లను చేస్తున్నట్లు పేర్కొన్నారు. విగ్రహాలను ఏయే ప్రాంతాల్లో నిమజ్జనం చేయాలనే విషయాన్ని అధికారికంగా ప్రకటించామని వెల్లడించారు.



వినాయక ఉత్సవ కమిటీలు పోలీసు శాఖకు సహకరించి వేడుకలను శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించాలని సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

# 20 ఏళ్లుగా పనిచేస్తూ.. 405 గ్రాముల బంగారం కాజేశాడు!

## జైన్ జ్యువెల్ పార్క్‌లో పనిచేస్తున్న వ్యక్తి అరెస్ట్..

## బంగారు ఆభరణాలు స్వాధీనం

**నరసాపురం సెప్టెంబరు 11 జనసముద్రం ప్రతినిది ధనుంజయ్**

నమ్మకంగా పనిచేస్తున్న ఉద్యోగి యజమాని వద్ద ఉన్న బంగారు ఆభరణాలను కాజేసిన ఘటన నరసాపురం పట్టణంలో వెలుగుచూసింది. సుమారు 20 ఏళ్లుగా జైన్ జ్యువెల్ పార్క్‌లో పనిచేస్తున్న వ్యక్తి, యజమానికి తెలియకుండా 405 గ్రాముల బంగారు ఆభరణాలను దొంగిలించినట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల వివరాల ప్రకారం. నరసాపురం డిఎస్పి మేకర్ సుధాకర్ వివరాలు ప్రకారం పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు మండలం గొల్లలకోడేరు గ్రామానికి చెందిన షేక్ లాల్ సాహెబ్ (35) నరసాపురంలోని జైన్ జ్యువెల్ పార్క్‌లో పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో యజమానికి తెలియకుండా బంగారు ఆభరణాలను దొంగిలించినట్లు అతనిపై ఫిర్యాదు అందింది. దీనిపై నరసాపురం టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైం నంబర్ 156/2026, బీఎన్ఎస్ సెక్షన్ 306 కింద కేసు నమోదైంది. ఈ కేసులో నిందితుడిని సెప్టెంబరు 10న సాయంత్రం 7.15 గంటలకు కేసు నమోదు అయిందని పోలీసులు తెలిపారు. అప్రమత్తమైన పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి నిందితుడి ఇంటి వద్ద మాటు వేసి అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు దొంగిలించిన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. పశ్చిమగోదావరి జిల్లా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నరసాపురం డీఎస్పీ మేక సుధాకర్ రావు, పట్టణ సీఐ ఆకుల రఘు ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితుడిని పట్టుకున్నారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.



# బీసీలకు రాజకీయ న్యాయం కల్పించాలి

**-బీసీ పొలిటికల్ ఫ్రంట్ డిమాండ్**




హైదరాబాద్, సెప్టెంబర్ 12 : జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు రాజకీయంగా తగిన ప్రాతినిధ్యం కల్పించాలని బీసీ ఇంటెలెక్చువల్ ఫోరం , బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్లు టి. చిరంజీవులు (విశ్రాంత ఐఏఎస్), బాలగొని బాలరాజ్ గౌడ్ డిమాండ్ చేశారు. ఇంటెలెక్చువల్ ఫోరం , బీసీ పొలిటికల్ ఫ్రంట్ సంయుక్త ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో '56 శాతం బీసీలు.. రాజకీయ న్యాయం ఎక్కడ? తెలంగాణ రాజకీయ ముఖచిత్రం' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్సీ మధుసూదనాచారి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, వివిధ బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధుసూదనాచారి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా బీసీలకు ఇంకా సంపూర్ణ రాజకీయ స్వాతంత్ర్యం రాలేదన్నారు. మైనారిటీలుగా ఉన్న అగ్రకులాల ఆధిపత్యం కొనసాగుతోందని, జనాభాలో మెజార్టీగా ఉన్న బీసీలు రాజ్యాధికారం, ఆర్థిక రంగాల్లో వెనుకబడి ఉన్నారని పేర్కొన్నారు. బీసీలు రాజ్యాధికారం చేపడితే అన్ని కులాలకు ఆర్థిక, సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు.

మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీలు రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. సంఘాలు, పార్టీలు వేరైనా బీసీలంతా ఐకమత్యంతో రాజ్యాధికారం దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

సమావేశంలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న మూడు మంత్రి పదవులను తక్షణమే బీసీలకు కేటాయించాలని, గవర్నర్ కోటాలో ఖాళీ కానున్న మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని తీర్మానించినట్లు చిరంజీవులు, బాలరాజ్ గౌడ్ వెల్లడించారు. వడ్డెర, కుమ్మరి, నాయీబ్రాహ్మణ తదితర కులాలకు ఇప్పటివరకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం లభించలేదని, ఆయా కులాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. జనగణనలో ప్రతి కులానికి ప్రత్యేక యూనిక్ కోడ్ కేటాయించాలని, బీసీల రాజకీయ ప్రాతినిధ్యంపై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తీర్మానించినట్లు తెలిపారు. బీసీలకు జరుగుతున్న రాజకీయ అన్యాయంపై గణాంకాలతో ప్రజా ఉద్యమాన్ని నిర్మించడంతో పాటు, బీసీ సమాజంలోని అన్ని కులాలు, సంఘాలు, మేధావులు ఐక్యంగా ముందుకు రావాలని సమావేశం పిలుపునిచ్చిందన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ విటల్, బీసీ పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, కటకం నర్సింగరావు, ఎర్ర సత్యనారాయణ, తాడూరి శ్రీనివాస్, నీరజ, అంబాల నారాయణ గౌడ్ పాల్గొన్నారు.

# రాజీనామా చేయాల్సింది ఎవరు?

**రూపాయి జీతం తీసుకొని పేదలకోసం పనిచేస్తున్న నేను రాజీనామా చేయలా?**
**రూ. 21 కోట్లు తీసుకొని అసెంబ్లీకి రాకుండా ఫార్మ్ హౌస్ లో ఉన్న కే.సీ.ఆర్. రాజీనామా చేయలా?**
**అధికారంలో ఉంటే అవినీతి.. ప్రతిపక్షంలో ఉంటే బ్లాక్‌మెయిల్ రాజకీయాలా?**
**'పొంగులేటి.. పొంగు' అంటూ ఎందుకు భయపడుతున్నారు?**
**మాజీ మంత్రి హరీష్ రావు ను ప్రశ్నించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**




హైదరాబాద్, సెప్టెంబర్ 12 : 22ఏ భూముల అంశాన్ని అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాలు చేస్తున్న రాజకీయ ఆరోపణలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజల భూ సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంటే.. అసత్య ప్రచారాలతో ప్రభుత్వాన్ని, తనను లక్ష్యంగా చేసుకోవడం ఎందుకని ప్రశ్నించారు.

"చీము, నెత్తురు, సిగ్గు, శరం ఉంటే రాజీనామా చేయాలని నన్ను అడుగుతున్నారు. మరి ప్రజాధనంతో ఇన్నేళ్లు అధికారాన్ని అనుభవించి.. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన వారు రాజీనామా చేయాల్సింది కాదా?" అని మంత్రి నిలదీశారు.

తాను ప్రతి నెల ఒక్క రూపాయి జీతం మాత్రమే తీసుకుంటూ, పేదల కోసం ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ టవర్స్ నిర్మాణంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తున్నానని తెలిపారు. "ప్రజల కోసం పనిచేస్తున్న నన్ను రాజీనామా చేయమంటారా?" అని ప్రశ్నించారు. ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి 21 కోట్ల రూపాయలు పొంది అసెంబ్లీకి ప్రజలకు మొఖం చాటేసిన కే.సీ.ఆర్. రాజీనామా చేయాలా? అని హరీష్ రావును ప్రశించారు.

అధికారంలో ఉంటే అవినీతి.. ప్రతిపక్షంలో ఉంటే బ్లాక్‌మెయిల్? "అధికారంలో ఉంటే అవినీతి.. ప్రతిపక్షంలో ఉంటే బ్లాక్‌మెయిల్. ఇప్పుడు చేస్తున్నది కూడా అదే. మీ బ్లాక్‌మెయిల్‌కు, తాటాకు చప్పుళ్లకు భయపడే ప్రభుత్వం ఇది కాదు" అని స్పష్టం చేశారు.

**'పొంగులేటి.. పొంగు' అంటూ ఎందుకు భయపడుతున్నారు?**

తన పేరును పదేపదే ప్రస్తావిస్తూ 'పొంగులేటి.. పొంగు' అంటూ ప్రతిపక్ష నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై మంత్రి ఘాటుగా స్పందించారు.

"పొంగులేటి.. పొంగు అని ఎందుకు పదేపదే అంటున్నారు? ఎందుకు అంత భయం? శుభకార్యంలో పాలు పొంగితే శుభం. కానీ గోదావరి, కృష్ణా నదులు ఉగ్రరూపంలో పొంగితే ఆ పొంగులో మీరే కాదు.. మీ పార్టీ కూడా నామరూపాలు లేకుండా పోతుంది" అని వ్యాఖ్యానించారు. కే.సీ.ఆర్. క్రింద పోర్లడినా మరోసారి ముఖ్యమంత్రి కాలేరని ఆనాడు ఖమ్మం సభలో నేను చెప్పినట్లుగానే వచ్చే ఎన్నికల్లో కూడా ఈ సభలో కుర్చేనిది కూడా ఇందిరమ్మ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు.

# జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి : శ్రావ్య సుధీర్ రెడ్డి



హైదరాబాద్, సెప్టెంబర్ 12 : సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో ఈ నెల 19న నిర్వహించనున్న భారీ "మెగా జాబ్ మేళా"ను జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాలని యూత్ కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షురాలు సంకరమద్ది శ్రావ్య సుధీర్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి సూచనలతో, కాంగ్రెస్ ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో కోదాడలోని సిసి రెడ్డి కాన్వెంట్ స్కూల్‌లో ఈ ఉపాధి నియామక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆమె కొనియాడారు. ఈ నెల 19న ఉదయం 8:00 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు జరిగే ఈ జాబ్ మేళాలో దేశంలోని వివిధ రంగాలకు చెందిన పలు ప్రముఖ కంపెనీలు, పరిశ్రమలు పాల్గొంటున్నట్లు తెలిపారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ పూర్తి చేసిన యువతీ యువకులు అందరూ దీనికి అర్హులని పేర్కొన్నారు. అభ్యర్థుల నైపుణ్యాల ఆధారంగా ఆయా కంపెనీలలో నేరుగా ఇంటర్వ్యూల ద్వారా తక్షణ కెరీర్ అవకాశాలు లభిస్తాయని వెల్లడించారు.నిరుద్యోగ యువత ఎలాంటి మధ్యవర్తులను నమ్మకుండా, నేరుగా కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి ఉద్యోగాలు పొందేందుకు ఇదొక సువర్ణావకాశమని ఆమె అన్నారు. అభ్యర్థుల నమోదు ప్రక్రియ కోసం ప్రాంగణంలో ప్రత్యేక రిజిస్ట్రేషన్ సహాయక కౌంటర్లు కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి నిరుద్యోగికి ఈ సమాచారం చేరేలా అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు. సూర్యాపేట జిల్లాలోని నిరుద్యోగ యువత తమ విద్యార్హతల సర్టిఫికెట్లు, బయోడేటా వంటి పూర్తి వివరాలతో సకాలంలో హాజరై, ఈ అవకాశాన్ని చేజార్చుకోకుండా విజయవంతం చేయాలని శ్రావ్య సుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి

**తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్ట రెడ్డి**






హైదరాబాద్, సెప్టెంబర్ 12 : విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్ట రెడ్డి అన్నారు. అవంతి గ్రూప్ ఆఫ్ కాలేజెస్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ వేడుకలు కాచిగూడ మ్యాడమ్ అంజయ్య హాల్ లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా

బాలకిష్ట రెడ్డి పాల్గొని అవంతి గ్రూప్ చైర్మన్, మాజీ మంత్రి ఎం శ్రీనివాసరావుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలో అనేక విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయని వాటికి అనుగుణంగా విద్యార్థులు రాణించాలన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కొత్త కోర్సులు తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిపారు. తెలంగాణ భారతదేశానికి ఒక దిక్సూచి లాంటిదన్నారు. అవంతి గ్రూప్ చైర్మన్ మాజీ మంత్రి ఎం. శ్రీనివాస రావు మాట్లాడుతూ.. అవంతి గ్రూప్స్ కళాశాల దేశంలోనే మొదటి స్థానంలో నిలుస్తుందన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు కష్టపడి చదివినప్పుడే ఉన్నత స్థాయికి చేరుకుంటారని సూచించారు. అవంతి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ అధ్యక్షులు జ్ఞానేశ్వరి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం ప్రియాంక, మేనేజింగ్ డైరెక్టర్ శ్రవణ్ కుమార్, ఉపాధ్యక్షులు ఎంవి ఎస్ఎస్ నందీష్ అవంతి కళాశాల గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ ఎన్ . వెంకటరమణ, గౌతమ్ మోడీ, చరణ్, డొమినిక్ గాడ్ ఫ్రైడ్ తదితరులు పాల్గొన్నారు.

# కామెడీ స్కిట్‌తో పోటీపడుతున్న బీఆర్ఎస్

**టీపీసీసీ మీడియా, కమ్యూనికేషన్ మాజీ చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి**

హైదరాబాద్, సెప్టెంబర్ 12 : తెలంగాణ భవన్ వేదికగా బీఆర్ఎస్ నిర్వహించిన మాక్ అసెంబ్లీపై టీపీసీసీ మీడియా , కమ్యూనికేషన్ మాజీ చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి తనదైన శైలిలో స్పందించారు. మాక్ అసెంబ్లీపై మార్క్ సెటైర్లు వేశారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా స్పందించిన సామ రామ్మోహన్ రెడ్డి.. బీఆర్ఎస్ మాక్ అసెంబ్లీని కామెడీ స్కిట్‌తో పోల్చారు. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా బీఆర్ఎస్ నేతలు డ్రామాలకు తప్ప దేనికీ పనికిరారంటూ విమర్శలు గుప్పించారు. మాక్ అసెంబ్లీలో పేరుతో ఈ విషయాన్ని మరోసారి నిరూపించుకుంటున్నారంటూ ఎద్దేవా చేశారు




# తార్నాకలో కొనసాగుతున్న 'సేవా-25' కార్యక్రమాలు..

**మోదీ 25 ఏళ్ల ప్రజాసేవ స్ఫూర్తితో 25 సేవా కార్యక్రమాలకు ప్రణాళిక..**



హైదరాబాద్, సెప్టెంబర్ 12 : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల నిరంతర ప్రజాసేవకు స్ఫూర్తిగా సికింద్రాబాద్ మహంకాళి జిల్లా బీజేపీ ఇంటలెక్చువల్ సెల్ ఇంచార్జ్ శ్రీరామ్ వెంకటేష్ ఆధ్వర్యంలో తార్నాకలో చేపట్టిన 'తార్నాక సేవా-25' కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం తార్నాక డివిజన్ లో అన్నదానం, మట్టి వినాయక విగ్రహాల పంపిణీ, వినాయక మండపాలకు సహకారం, ప్రజా అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్ట్రీట్ నంబర్ 3లో మట్టి వినాయక విగ్రహాలను స్థానికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీ రామ్ వెంకటేష్ మాట్లాడుతూ.. నరేంద్రమోదీ 25 ఏళ్లలో ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా ప్రజల కోసం పని చేస్తూ నేడు గ్లోబల్ లీడర్ గా ఎదగడం జరిగిందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా 25 సేవా కార్యక్రమాలను చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా నేడు అయిదు కార్యక్రమాలను చేశామన్నారు. మండప సేవ, యువతకు అవగాహన కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు, మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం ఇలా వివిధ రకాల కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. యువతకు సామాజిక సేవ మీద అవగాహన కల్పించడం కోసం మరిన్ని కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాం చందర్ రావు కుమారుడు అడ్వకేట్ అవనీష్ మాట్లాడుతూ.. సేవ అనేది ఒకరోజు కార్యక్రమం కాదని, నిరంతరం కొనసాగాల్సిన బాధ్యత అన్నారు. తార్నాక డివిజన్ అధ్యక్షుడు కంటే కరుణాకర్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాసేవ అందరికీ స్ఫూర్తిదాయకమని, అదే స్ఫూర్తితో తార్నాకలో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని అన్నారు. కార్యక్రమాల్లో అడ్వకేట్ శ్రీనివాస్, సుబ్బారావు, కృష్ణ గౌడ్, దేవ, రాధాకృష్ణ, మోహన్, పవన్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువత, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద నిరసనను ఖండించిన బీఆర్ఎస్వీ, మాదిగ జేఏసీ..

**ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద విద్యార్థి నేతల నిరసన.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు..**



హైదరాబాద్, సెప్టెంబర్ 12 : మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫామ్ హౌస్ వద్ద కాంగ్రెస్ నాయకులు నిర్వహించిన నిరసనను ఖండిస్తూ ఉస్మానియా యూనివర్సిటీలో బీఆర్ఎస్వీ, ఓయూ మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొంపల్లి నరేష్, ఓయూ మాదిగ జేఏసీ చైర్మన్ బుసిపాక గణేష్ మాదిగ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ర్యాలీ నిర్వహించి ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కొంపల్లి నరేష్, గణేష్ మాదిగ మాట్లాడుతూ దళితులు, మాదిగల అంశాలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం సరికాదన్నారు. కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద చావు డప్పులతో నిరసన చేపట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ పిలుపుతో దళితులు, మాదిగ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న విషయాన్ని గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో పలువురు మాదిగ విద్యార్థి నాయకులకు రాజకీయ, రాష్ట్రస్థాయి పదవుల్లో అవకాశాలు కల్పించారని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే ప్రజాస్వామ్య పద్ధతుల్లో తీవ్రంగా ప్రతిఘటిస్తామని విద్యార్థి నేతలు హెచ్చరించారు. దళిత విద్యార్థుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిరసనలు కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శులు కొండా గణేష్, గంగధార వెంకట్, అర్జున్, గోపి, సాయి, సాయికిరణ్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుల విగ్రహాలు పంపిణీ చేసిన గంప వెంకటేష్ గుప్త




కడ్తాల్ న్యూస్ (సెప్టెంబర్12)జనసముద్రం

రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రంలో పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గంప వెంకటేష్ గుప్త మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు.

గత 11 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం వినాయక చవితి సందర్భంగా కడ్తాల్ మండల ప్రజలకు ఈ ట్రస్ట్ ద్వారా మట్టి గణపతులను పంపిణీ చేస్తూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్నారు. విగ్రహాల వల్ల జరిగే నీటి కాలుష్యాన్ని అరికట్టాలని, ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులనే పూజించి పర్యావరణాన్ని కాపాడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ట్రస్ట్ సభ్యులు,ఆర్యవైశ్య సంఘము నాయకులు,స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, పిల్లలు పాల్గొన్నారు




# మోహిని నుంచి.. ఓ చిన్న రిక్వెస్ట్

వదిన... ఒక స్వచ్ఛమైన, కల్తీ లేని వందశాతం అసలైన హారర్ సినిమా రకం మంత్రగత్తె' అంటూ కుటుంబం మొత్తాన్ని కూర్చోబెట్టి.. తన వదిన ఎలాంటిదో చెప్పి నమ్మించాలని ప్రయత్నిస్తున్నాడో వ్యక్తి. మరి అతను చెప్పేది నిజమేనా? అందరూ అది నమ్మారో లేదో తెలియాలంటే 'నయీ నవేలి' సినిమా చూడాల్సిందే. యామీ గౌతమ్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రమిది. బాలాజీ మోహన్ దర్శకత్వంలో ఆనంద్ ఎల్ రాయ్, హిమాన్షు శర్మ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. దసరా పండగ సందర్భంగా అక్టోబరు 16న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం 'లేడీస్ అండ్ జెంటిల్‌మెన్.. మోహిని నుంచి ఒక చిన్న రిక్వెస్ట్' అనే వ్యాఖ్యలతో తాజాగా ఈ చిత్ర అధికారిక టీజర్‌ను ఇన్‌స్టాలో విడుదల చేసింది. ఇందులో 'మంత్రగత్తెనా? అంతేనా? ఇద్దరు మంత్రగత్తెలు, ముగ్గురు రాక్షసులు, నాలుగు దెయ్యాలని అల్పాహారంగా తింటాను.. లేడీస్ అండ్ జెంటిల్‌మెన్ థింక్ బిగ్' అంటూ యామీ చెప్పిన డైలాగులు, సరికొత్త అవతారంలో భయపెట్టిన తీరు ఆసక్తిని రేకెత్తించాయి. ఈ చిత్రంలో ఒక సాధారణ కుటుంబ ప్రపంచాన్ని తలకిందులు చేసే కోడలు మోహిని పాత్రలో ప్రేక్షకుల్ని అలరించనుంది యామి.

# రివ్యూలతో సినిమాను పడగొట్టండి చూద్దాం..: 'స్పిరిట్' నిర్మాత సవాల్



రివ్యూలతో సినిమాల స్థాయిని తగ్గించలేరని నిర్మాత ప్రణయ్ రెడ్డి అన్నారు. ఆయన నిర్మించిన 'రోమాంచకం' ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. ఈ సినిమాపై వచ్చిన విమర్శల గురించి మాట్లాడిన ప్రణయ్.. ఒక ప్రాజెక్ట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం వెనక ఎంతో మంది కష్టం ఉంటుందని తెలిపారు. తాను నిర్మాతగా వ్యవహరిస్తోన్న అప్‌కమింగ్ చిత్రం 'స్పిరిట్' గురించి ఆయన ఓ ఇంటర్వ్యూలో ప్రస్తావించారు."నిర్మాణ రంగంలో ఉన్నవారికే.. ఆ కష్టాలు తెలుస్తాయి. రైటర్ రాసిన కథను తెరపైకి తీసుకురావడానికి దర్శకుడు ఎంత కష్టపడతాడో, షూటింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తుతాయో అందరికీ అర్థం కావు. 'రోమాంచకం' సినిమా రివ్యూ విషయంలో కొందరు కోడిగుడ్డు మీద ఈకలు పీకినట్లు వ్యవహరించారు. వారికి నిజంగా అంత సామర్థ్యం ఉంటే.. రాబోయే 'స్పిరిట్' స్థాయిని తగ్గించగలరా?" అని ప్రణయ్ సవాల్ విసిరారు. హైఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా రానున్న 'స్పిరిట్' విడుదలకు ముందే వార్తల్లో నిలుస్తోంది. మొదట ఈ సినిమాకు దీపికను ఎంపిక చేశారు. ఈ ప్రాజెక్ట్ కోసం దర్శకుడు సందీప్ ఆమెతో ఏడాదిన్నర వర్క్ చేశారు. ఆ తర్వాత దీపిక స్థానంలోకి త్రిప్తి దిమ్రీని తీసుకున్నారు. ఆ సమయంలో దీపిక ఈ కథను లీక్ చేశారనే ఆరోపణలు తీవ్ర చర్చకు దారి తీశాయి. ప్రభాస్ హీరోగా సందీప్ వంగా రూపొందిస్తోన్న ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 5న విడుదల కానున్న విషయం తెలిసిందే

# చిక్కుముడిని విప్పాలంటే 'షాక్' ఒక్కటే మార్గం




"నువ్వు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా నేను నీకు తోడుగా ఉంటాను. నిన్ను ఎప్పుడూ జాగ్రత్తగా చూసుకుంటాను. అమ్మ నిన్ను ఎప్పటికీ ప్రేమిస్తూనే ఉంటుంది" అంటూ 'షాక్: ట్రస్ట్ నో వన్' ప్రపంచాన్ని పరిచయం చేసింది సిరీస్‌బృందం. బాలీవుడ్ కథానాయిక పరిణీతి చోప్రా ప్రధాన పాత్రలో రూపొందిన సిరీస్ ఇది. సప్న మల్హోత్రా, సిద్ధార్థ్ పి.మల్హోత్రా సంయుక్తంగా నిర్మించారు. ఈ సిరీస్‌లో జెన్నిఫర్ వింగెట్, అనూప్ సోనీ, సుమిత్ వ్యాస్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సిరీస్ ఈ నెల 24 నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రసారం కానుంది. ఈ నేపథ్యంలో సామాజిక మాధ్యమాల వేదికగా ట్రైలర్‌ను విడుదల చేసింది సిరీస్ బృందం. "ఈ చిక్కుముడిని విప్పడానికి 'షాక్' తప్ప వేరే మార్గం లేదు" అనే వ్యాఖ్యను జోడించింది. "ఆపేక్ష ఎనిమిదేళ్ల క్రితం అదృశ్యమైంది. వాళ్లు ఆమె కోసం వెతుకుతున్నారు. మీ ఊహకు, వాస్తవానికి మధ్య ఉన్న తేడా మీకు అర్థమవుతోందా? ఎవరో మిమ్మల్ని పిచ్చిదానిలా మార్చడానికి ప్రయత్నిస్తున్నారు" అనే సంభాషణలతో సాగుతున్న ట్రైలర్ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటోంది.




# ఆ మార్పునకు సిద్ధంగా ఉన్నా!

"బిడ్డ పుట్టడం వల్ల జీవితం మారిపోతుందని అందరూ చెబుతారు. నేను ఆ మార్పుని స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నాన"ని అంటోంది కథానాయిక సమంత. ఇటీవలే 'మా ఇంటి బంగారం' చిత్రంతో విజయాన్ని అందుకున్న ఆమె.. త్వరలో తల్లి కాబోతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే సమంత తన జీవితంలోని కొత్త దశ గురించి ఆసక్తికరమైన సంగతుల్ని తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది. "తస్సాదియ్యా' పాట చిత్రీకరణలో గర్భవతినని తెలిసింది. ఆ సమయంలో కొంచెం అనారోగ్యంగా ఉన్నప్పటికీ చిత్రీకరణని కొనసాగించాం. ఇప్పుడా సందర్భాన్ని వెనక్కి తిరిగి చూసుకున్నా సహజంగానే కుదిరినట్లు అనిపిస్తుంది. బిడ్డ పుట్టడం 'మీ జీవితాన్ని పూర్తిగా మార్చేస్తుంది' అని అందరూ చెప్పే మాటను నేను నిజంగా నమ్ముతాను. దానిని ఆస్వాదించడానికి కూడా సిద్ధంగా ఉన్నాను. వృత్తి పరంగా కొంత కాలం విరామం తీసుకున్నప్పటికీ నా శరీరం చెప్పే దానిపైనే దృష్టి పెడతాను. బాధ్యతల నుంచి పూర్తిగా తప్పుకోవడం లేదు. మా నిర్మాణ సంస్థలో కొత్త ప్రతిభని ప్రోత్సహిస్తూ.. మరెన్నో చిత్రాలు రాబోతున్నాయి. వాటికి అవసరమైన సమయాన్ని కేటాయిస్తూనే అన్నింటినీ బ్యాలెన్స్ చేసుకుంటాను. భవిష్యత్తులో కూడా బలమైన మహిళా ప్రాధాన్య పాత్రలు కలిగిన చిత్రాలొస్తాయి" అని చెప్పింది.



# తెలుగులోకి హనుమాన్ అంశ్

ఎలాంటి అంచనాల్లేకుండా ఓ చిన్న సినిమాగా విడుదలై.. ఉత్తరాదిలో సంచలన విజయాన్ని అందుకున్న సినిమా 'హనుమాన్ అంశ్'. ప్రముఖ ఆధ్యాత్మిక గురువు నీమ్ కరోలి బాబా జీవితాధారంగా రూ.2కోట్ల బడ్జెట్‌తో నిర్మితమైన ఈ చిత్రం.. బాక్సాఫీస్ వద్ద రూ.150కోట్ల వసూళ్లు రాబట్టి రికార్డులు సృష్టించింది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడీ సినిమాని తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సిద్ధమయ్యారు దర్శకుడు త్రివిక్రమ్. ఆయన సమర్పణలో దీన్ని ఈ నెల 18న తెలుగులో విడుదల చేయనున్నట్లు శుక్రవారం ప్రకటించారు. 1900-1973 మధ్య కాలంలో జీవించిన ఆధ్యాత్మిక గురువు, హనుమాన్ భక్తుడు నీమ్ కరోలి బాబా జీవితం.. ఆయన చేసిన బోధనల ఆధారంగా విశాల్ చతుర్వేది ఈ చిత్రాన్ని రూపొందించారు. శోభిత్ శ్రీవాత్సవ ప్రధాన పాత్ర పోషించారు. చందన్ ఆనంద్, పూర్ణిమ తివారి తదితరులు కీలక పాత్రల్లో నటించారు.

## రోడ్డు వెడల్పు చేసిన అదే పరిస్థితి అడ్డ దిడ్డం గ నిలిపివుంచిన వాహనాలతో ఇబ్బందులు పడుతున్నా పాదచారులు పట్టించుకోని ట్రాఫిక్ సిబ్బంది

జనసముద్రం న్యూస్,టౌన్ మెయిన్ రోడ్డు,విశాఖపట్నం,సెప్టెంబర్13



టర్నర్ చౌల్ట్రీ జంక్షన్ నుంచి కురుపాం మార్కెట్ వరకు ఇంతకు ముందు ఇరుకు గ వున్న మెయిన్ రోడ్డు తో ఎలాటి ఇబ్బందులు అయితో పడ్డం జరిగిందో ఇప్పుడూ రోడ్డు వెడల్పు చేసిన తరువాత కూడా అడ్డ దిడ్డంగ పార్కింగ్ చేసిన వాహనాలతో అదే విధమైన ఇబ్బందులు పడుతున్నామని ఇటు వైపుగ నిత్యం రాక పోకలు సాగించే పాదచారులు సైకిలిస్టులు ద్విచక్ర వాహనదారులు విద్యార్దిని విద్యార్దులు మహిళలు వృద్దులు చెబుతున్నారు,,గతంలో రోడ్డు ఇరుకుగా వుండడం వలన ఎదురుగుండా వాహనాలను వెనుక వైపుగా వొచ్చే వాహనాలను తప్పించుకోలేక ఇబ్బంది పడేవరమని కానీ ఇప్పుడు ఇంచుమించు 80 , 100అడుగుల వరకు రోడ్డు వెడల్పు చేశారని కానీ తాము అడ్డ దిడ్డంగ నిలిపి ఉంచిన వహనలతో (కార్లు, అటోలు,వ్యాన్లు,వెూటార్ సైకిళ్ళ,భారీవాహనాలు) ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారు,, ఈ ప్రాంతంలో ట్రాఫిక్ పర్యవెక్షణ లేక పోవడం వలన అడ్డ దిడ్డం గ వాహనాలను పార్క్ చేస్తున్నారు అని చెంగ్లరావు పేట కు చెందిన ఒక మహిళ చెప్పారు,,అడ్డ దిడ్డం గ పార్క్ చేసిన వాహనాల వలన తామంతా భారీ వాహనాల భారీ నుంచి తప్పించుకోలేక ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు,,ఇప్పటి కైన సంభందిత ట్రాఫిక్ సిబ్బంది స్పందించి ఈ ప్రాంతంలో ఎవరు అడ్డ దిడ్డమ్ గా వాహనాలను పార్క్ చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు,,

## కరాటే లో పథకాలు సాధించిన విద్యార్థుల ను అభినందించిన టిడిపి వార్డు ఇంఛార్జి




జనసముద్రం న్యూస్, మధురవాడ,విశాఖపట్నం, సెప్టెంబర్ 13

డాక్టర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో షోటో ఖాన్ కరాటే అకాడమీకి చెందిన విద్యార్థులు పథకాలు సాధించారు వయసు బరువు ప్రాతిపదికంగా జరిగిన కాటా కుమితే విభాగాలలో బి. రిత్విక్ అండర్ 12 విభాగంలో కాటా సిల్వర్ మెడల్ కుమితీలో బ్రాంచ్ మెడల్, వి. యోషితా శ్రీ అండర్ నైన్ విభాగంలో గోల్డ్ సాధించగా టీం కోచ్ ఎస్ కె మదీనా ని మెమొంటోతో 12వ వార్డు టిడిపి ఇంచార్జ్ గాడి సత్యం గారు మరియు వి. ఎస్.టి. స్కూల్ ప్రిన్సిపాల్ జి ఎస్ నాయుడు గారు విద్యార్థులను పథకాలతో అభినందించారని చీఫ్ కోచ్ బి రాజేశ్వర రావు తెలియజేశారు.

## ప్రముఖ సిద్ధాంత వేత్త కామ్రేడ్ సీతారామ్ ఏచూరి.

నెల్లూరు, సెప్టెంబర్ 12, జన సముద్రం జిల్లా ప్రతినిధి.



కామ్రేడ్ సీతారాం ఏచూరి భారత కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రముఖ సిద్ధాంత వేత్త,కమ్యూనిస్టు దిగ్గజం, భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు మాజీ అఖిలభారత కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి రెండవ వర్ధంతి కార్యక్రమం శనివారం గూడూరు లోని సి.పి.ఎం పార్టీ కార్యాలయంలో శాఖ కార్యదర్శి జోగి.శివకుమార్ అధ్యక్షతన జరిగింది. నాయకులు కామ్రేడ్ సీతారాశీ ఏచూరి చిత్రపటానికిపూలమాలలువేసిజోహార్లుఅర్పించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రజల కోసం,ప్రజలతో పాటు,జీవిత మంతా పోరాటమే లక్ష్యంగా, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో వ్యక్తిగత సంబంధాలు కొనసాగిస్తూ, రాజకీయ విభేదాలను చర్చల ద్వారా పరిష్కరించడానికి ప్రయత్నించే నాయకుడిగా ఆయనకు గుర్తింపు వచ్చిందని, సీతారాశీఏచూరికేవలంరాజకీయనాయకుడుమాత్రమేకాదని మార్క్సిజం,సామాజికవాదం,మతతత్వం,భారత రాజకీయాలపై రచనలు చేయడం జరిగిందని, సీతారాశీ ఏచూరి 1952 ఆగస్టు 12వ తేదీ మద్రాస్ లో జన్మించారని, 2024 ఆగస్టులో ఆయన ఢిల్లీలోని ఎయిమ్స్ లో చేరడం జరిగిందని, శ్వాస కోస సంబంధిత తీవ్రమైన అనారోగ్యంతో చికిత్స పొందుతూ 2024 సెప్టెంబర్ 12వ తేదీన మరణించడం జరిగిందని,ఆయన వయస్సు 72 సంవత్సరాలు ఆయన కుటుంబ సభ్యుల నిర్ణయంతో ఆయన భౌతిక కాయాన్ని ఎయిమ్స్ కు వైద్య,విద్య, పరిశోధన కోసం దానం చేయడం జరిగిందనితెలియజేశారు.ఈకార్యక్రమంలోనాయకులుటి.వెంకటరామిరెడ్డి,పుట్టాశంకరయ్య,పామంజిమణి,బి.వి.రమణయ్య , అడపాల ప్రసాద్,ఎంబేటి చంద్రయ్య,ఎస్.డి.రఫీ, గండికోట మధు, ధారా కోటేశ్వరరావు బి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి మహిళ నేత నిర్మలని పరామర్శించి నపర్వత రెడ్డి రాణా ప్రమోద్ రెడ్డి



నెల్లూరు, సెప్టెంబర్ 12, జనసముద్రం జిల్లా ప్రతినిధి

నెల్లూరు 53వ డివిజన్ వాటర్ ట్యాంక్ ప్రాంతంలో వైసీపీ మహిళా నాయకురాలు నిర్మలని వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తనయులు పర్వతరెడ్డి రానా ప్రమోద్ రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా వారి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకొని, అండగా ఉంటామని భరోసా కల్పించారు.

నిర్మల,త్వరగా కోలుకొవాలని,రానా ప్రమోద్ రెడ్డి ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో 53వ డివిజన్ ఇంచార్జ్ వెంగల్ రెడ్డి , స్థానిక నాయకులు జయలక్ష్మి రెహనా గారు,అనూప్ బాలు, సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## అద్దేపల్లి సర్వీశెట్టి ఆశయాలను కాపాడాలి

నరసాపురం సెప్టెంబర్ 12 జనసముద్రం ప్రతినిధి ధనంజయ్



మానవతావాది, విద్యాదాత, మహిళా అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన మాన్యశ్రీ కీ.శే. పద్మశ్రీ అద్దేపల్లి సర్వీశెట్టి 120వ జయంతి వేడుకలు నరసాపురంలోని బి.జి.బి.ఎస్. మహిళా ఎయిడెడ్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. బి.జి.బి.ఎస్. కళాశాల లెక్చరర్ పిల్లి ఝాన్సీలక్ష్మీ బాయ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాడి నెహ్రూ ప్రత్యేక అతిథిగా బహుజన కులాల రాష్ట్ర అధ్యక్షులు చింతపల్లి గురుప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, అద్దేపల్లి సర్వీశెట్టి 1932వ సంవత్సరంలో రాయపేట, నరసాపురంలో హిందూ స్త్రీ పునర్వివాహ సహాయక సంఘం ను స్థాపించి, మహిళల విద్యాభివృద్ధి మరియు సామాజిక అభ్యున్నతికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. దాతల సహకారంతో బి.జి.బి.ఎస్. విద్యాసంస్థల అభివృద్ధికి ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు. అదే సమయంలో కళాశాల ప్రస్తుత పరిస్థితిపై అధ్యాపకులు ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా ఆత్మగౌరవం కోసం స్థాపించిన ఈ విద్యాసంస్థలో ప్రస్తుత కార్యవర్గం పనితీరుపై పలు ఫిర్యాదులు వస్తున్నాయని, కళాశాల సెక్రటరీ & కరస్పాండెంట్ గా కొనసాగుతున్న నూలి శ్రీనివాసు వ్యవహారశైలిపై విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు. విద్యాసంస్థ ప్రయోజనాల కంటే వ్యక్తిగత ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని, కళాశాల ఆస్తులు, పరిపాలన, ఆర్థిక వ్యవహారాలపై పారదర్శకత పాటించాలని కోరారు. కళాశాల ఆస్తుల పరిరక్షణ, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి, అవసరమైతే ప్రస్తుత విద్యా కమిటీని రద్దు చేసి నరసాపురంకు చెందిన పుర ప్రముఖులతో నూతన కమిటీని నియమించాలని తీర్మానించారు. అద్దేపల్లి సర్వీశెట్టి ఏ ఆశయంతో ఈ విద్యాసంస్థను నిర్మించారో ఆ లక్ష్యాలను కాపాడుతూ కళాశాలకు పూర్వ వైభవం తీసుకురావాల్సిన బాధ్యత అందరిపై ఉందని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గవర్నింగ్ బాడీ శాశ్వత సభ్యులు కోట్ల రామ్ కుమార్, బిల్ బ్రదర్స్, దిపాటి శివప్రసాద్, మహమ్మద్ షాన్వాజ్ ఖాన్, మేనసత్తి నరేష్, బొక్క సహదేవుడు, నారాయణ, సాయి బాబా, కావలి నాని, కొల్లాబత్తుల రాంపండు, వీరవల్లి గంగలక్ష్మీ, తేనేటి శేఖర్ తదితర కాలేజీ పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి దళిత మహిళను రానివ్వడం లేదని ఫిర్యాదు.

-ఆరు నెలలుగా విధులకు దూరం చేస్తున్నారంటూ ఆయా ఆరోపణ.
-వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్యను ఆశ్రయించిన బాధితురాలు.
-దళిత మహిళకు అంగన్వాడీ కేంద్రంలో అడ్డంకులు?

కళ్యాణదుర్గం/కుందుర్పి , సెప్టెంబర్ 12, జనసముద్రం న్యూస్:




కళ్యాణదుర్గం మండలం కొత్తూరు గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తూరు గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో పనిచేస్తున్న దళిత మహిళను విధులకు హాజరుకాకుండా అడ్డుకుంటున్నారనేఆరోపణలుకలకలంరేపుతున్నాయి. గత ఐదేళ్లుగా అంగన్వాడీ కేంద్రంలో ఆయాగా పనిచేస్తున్న ఏసన్న భార్య నిరీక్షణ.. గత ఆరు నెలలుగా కొంతమంది తనను కేంద్రంలోకి రానివ్వకుండాఅడ్డుకుంటున్నారనిఆరోపించారు. అంతేకాకుండా అంగన్వాడీ కేంద్రానికి తాళాలు వేసి తనను విధులకు దూరం చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పలుమార్లు సమస్యను తెలియజేసినా పరిష్కారం కాలేదని బాధితురాలు పేర్కొన్నారు. తనకు న్యాయం చేసి తిరిగి విధుల్లో కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ నేపథ్యంలో బాధితురాలు నిరీక్షణతో పాటు ఎమ్మార్పీఎస్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్యాణదుర్గం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త, మాజీ ఎంపీ తలారి రంగయ్యను కలిసి సమస్యను వివరించారు. అనంతరం వినతిపత్రం సమర్పించి, సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరారు. విచారణ చేపట్టాలని డిమాండ్ అంగన్వాడీ కేంద్రానికి తాళాలు వేసి విధులకు ఆటంకంకలిగిస్తున్నారనే ఆరోపణలపై అధికారులు తక్షణమే సమగ్ర విచారణ చేపట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు, అంగన్వాడీ కేంద్రం సజావుగా పనిచేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కళ్యాణదుర్గం నియోజకవర్గ అధ్యక్షులుకుందుర్పిలక్ష్మణమూర్తి,సీనియర్నాయకులుఎల్లప్ప, హనుమంతరాయుడు, చంద్ర, చెర్లోపల్లి ప్రకాష్, ఏసన్న తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ సిద్ధాంత వారసుడు ఆచార్య వినోబా భావే తమ యొక్క నివాళి సందేశంలో పేర్కొన్న సర్వోదయ వక్తలు

జనసముద్రం న్యూస్,దివాన్ చెరువు, రాజమండ్రి,(విశాఖ బ్యూరో),సెప్టెంబర్13,






రాష్ట్ర సర్వ సేవా సంఘ్ కమిటీ ఆదేశాల మేరకు, రాజమండ్రిలోని నూతన జిల్లా కార్యాలయంలో సర్వోదయ మండల్ తూర్పు గోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భూదాన్ ఉద్యమ ప్రణేత, భూదాన యోధుడు ఆచార్య వినోబా భావే గారి 131వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ ప్రతినిధులు ఒకరికొకరు జయంతి శుభాకాంక్షలు తెలుపుకుని మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం వినోబా భావే గారి ఆశయాలకు అనుగుణంగా సమాజంలోని పేదలకు, సుమారు 50 మంది వయోవృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా జనరల్ సెక్రటరీ శేషు కలపాల అధ్యక్షత వహించగా, పలువురు ముఖ్య నాయకులు వినోబా భావే గారి సేవలను, సర్వోదయ ఆశయాలను కొనియాడారు:

పాతాళ వీరబాబు (జిల్లా అధ్యక్షులు, ముఖ్య వక్త): “గాంధీజీ ఆధ్యాత్మిక వారసుడిగా, అహింసా మార్గంలో భూదాన ఉద్యమం ద్వారా లక్షలాది ఎకరాల భూమిని నిరుపేదలకు పంపిణీ చేసిన మహనీయుడు వినోబా భావే. ఆయన చూపిన ‘సర్వోదయ‘ (అందరి అభ్యుదయం) మార్గం నేటి సమాజానికి ఎంతో అవసరం. జిల్లా వ్యాప్తంగా సర్వోదయ సంస్థ విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలను మరింత వేగవంతం చేయడానికి, గాంధేయవాద సూత్రాలను ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి ప్రభుత్వాలు ‘సర్వోదయ మండల్ బోర్డు‘ను ఏర్పాటు చేసి, తగిన సహకారం అందించాలి.“ శ్రీమతి పి. ఎస్తేర్ రాణి (ప్రత్యేక ఆహ్వానితురాలు, అమ్మాజీ వెల్ఫేర్ ఫౌండర్ & ప్రెసిడెంట్): “వినోబా భావే గారి త్యాగం, నైతిక విలువలు నవసమాజ నిర్మాణానికి దిక్సూచి వంటివి. మానవత్వమే పరమావధిగా పనిచేసే ఇటువంటి స్వచ్ఛంద సంస్థలకు నా వంతు పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది. వృద్ధులు, అనాథల సంక్షేమం కోసం సర్వోదయ మండల్‌తో కలిసి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతాం.“

పి.ఆర్.ఓ రాజ్ కిషోర్: సమాజంలో వెనుకబడిన వర్గాల కోసం సర్వోదయ సేవలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

శ్రీమతి నిర్మలా రాణి (జిల్లా ఉపాధ్యక్షురాలు): ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సర్వోదయ మండల్ సేవా కార్యక్రమాలకు ప్రభుత్వ యంత్రాంగం మరియు ప్రజాప్రతినిధులు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసంగించారు. చివరగా జిల్లా జనరల్ సెక్రటరీ శేషు కలపాల గారు విచ్చేసిన నాయకులకు, సభ్యులకు ధన్యవాదాలు తెలియజేయగా, జాతీయగీతం ‘జన గణ మన‘ ఆలాపనతో ఈ వేడుకలు ఘనంగా ముగిశాయి.

## ప్రపంచ ప్రథమ చికిత్స దినోత్సవం.

- పిఎంపీలు ప్రధాన చికిత్సపై అవగాహన కలిగిఉండాలి
- ప్రతి సంవత్సరం సెప్టెంబర్ రెండో శనివారం ప్రపంచ ప్రథమ చికిత్స దినోత్సవం

-డాక్టర్ ఏ. వైష్ణవి,

నెల్లూరు, సెప్టెంబర్ 12, జనసముద్రం జిల్లా ప్రతినిధి.




మెదడు, నరముల వ్యాధి వైద్య నిపుణులు.
జిల్లా యువజన సంక్షేమ శాఖ (సెట్నెల్), నెల్లూరు. మరియు కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) నెల్లూరు డివిజన్ ఆధ్వర్యంలో వరల్డ్ ఫస్ట్ ఎయిడ్ డే జరిగినది. ఈ కార్యక్రమానికి ప్రముఖ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ ఏ. వైష్ణవి పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఏడాది సెప్టెంబర్ రెండో శనివారం ప్రపంచ ప్రథమ చికిత్స దినోత్సవం (వరల్డ్ ఫస్ట్ ఎయిడ్ డే) జరుపుకుంటారని. 2000 సంవత్సరంలో ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ రెడ్ క్రాస్ అండ్ రెడ్ క్రెసెంట్ సొసైటీస్ ( ఐ ఎఫ్ ఆర్ సి ) ద్వారా పరిచయం చేయబడిందని ఆమె అన్నారు అన్నారు. ప్రథమ చికిత్సలో ముఖ్యమైనది కార్డియో పల్మనరీ రెసిసిటేషన్ ( సి పి ఆర్ ) మనిషి ఊపిరి ఆగిపోయినా (కార్డియాక్ అరెస్ట్) లేదా గుండె రక్తాన్ని పంపింగ్ చేయడం నిలిపివేసిన వ్యక్తుల ప్రాణాలను కాపాడటానికి ఈ ప్రక్రియను చేస్తారు. అంబులెన్స్ వచ్చేలోపు లేదా సరైన వైద్యం అందేలోపు బాధితుడి గుండె మళ్ళీ పనిచేసేలా చేయడానికి ఇది సహాయపడుతుందని అన్నారు. ఈ సీపీఆర్ లో బాధితుడు స్పృహలో ఉన్నాడా లేదా అని భుజం తట్టి గమనించాలని. సహాయం కోసం వెంటనే ఆసుపత్రికి లేదా అంబులెన్స్ కు (108) సమాచారం ఇవ్వాలి. బాధితుడిని గట్టి నేలపై పడుకోబెట్టి, రెండు చేతుల వేళ్ళను లాక్ చేసి ఛాతీ మధ్య భాగంలో బలంగా, వేగంగా (నిమిషానికి 100 నుంచి 120 సార్లు) నొక్కాలి. అవసరమైతే కృత్రిమ శ్వాస (మౌత్ టు మౌత్) అందించాలి. అయితే ఛాతీని నొక్కడం ప్రాథమికంగా అత్యంత కీలక మైనదని, దీనితో పాటు ఎక్కడైనా గాయాలైనప్పుడు చేయు ప్రథమ చికిత్స గాయంపై శుభ్రమైన గుడ్డతో లేదా చేతితో నేరుగా ఒత్తిడి ఉంచి రక్తస్రావం ఆపడం, కాలిన గాయాలపై వెంటనే చల్లటి నీటిని కొన్ని నిమిషాల పాటు ప్రవహింపజేయాలన్నారు. ఎవరికైనా గొంతులో ఏదైనా అడ్డుపడి ఊపిరాడనప్పుడు ( చోకింగ్ ) ‘హైమ్లిచ్ మానివర్‘ పద్ధతిని ఉపయోగించాలని తెలిపారు. సెట్నెల్‌సీఈవో అంచనాల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రథమ చికిత్స, ఫస్ట్ ఎయిడ్ అనగా ప్రథమం లేదా అకస్మాత్తుగా అస్వస్థత ఏర్పడిన వ్యక్తికి వైద్య సహాయం అందేలోపు ఆప్రదేశంలోనే అందించే ప్రాథమిక మరియు తాత్కాలిక వైద్య సహాయం అని, ప్రాణాలను కాపాడడం, గాయం మరింత తీవ్రం కాకుండా నిరోధించడం, కోలుకోవడానికి సహాయపడడం దీని ముఖ్య ఉద్దేశం అన్నారు. అనంతరం పీఎంపీ నాయకులు డాక్టర్ వైష్ణవిని, డాక్టర్ గోకుల్ కృష్ణన్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పీఎంపీ గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, ఉప్పలపాటి రామదాస్, నంద్యాల మాలిని, ఓ. మస్తానయ్య, ఏ. రాజేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు, పిఆర్వో మురళి తదితరులు పాల్గొన్నారు.

## పుష్కర ఘాట్ల వద్ద నిఘాకై సీసీ కెమెరాల ఏర్పాటుకు పోలీసుల పరిశీలన

తూర్పుగోదావరి/ సీతానగరం/ సెప్టెంబర్ 12/ జనసముద్రం న్యూస్:





రాబోయే పుష్కరాల నేపథ్యంలో భక్తుల భద్రత, ట్రాఫిక్ నియంత్రణే లక్ష్యంగా పోలీస్ శాఖ ముందస్తు చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ డీ. నర్సింహ కిషోర్ ఆదేశాల మేరకు, సీతానగరం ఎస్సై ఎల్. శ్రీను నాయక్ ఆధ్వర్యంలో సాంకేతిక నిపుణులతో కలిసి సీతానగరం పుష్కర ఘాట్లను శనివారం పరిశీలించారు. భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ఘాట్ల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, ప్రధాన జంక్షన్లు, పార్కింగ్ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలాలను గుర్తించారు. ఈ కెమెరాల నిఘా ద్వారా ట్రాఫిక్ కష్టాలను నివారించడంతో పాటు, అత్యవసర సమయాల్లో సిబ్బందిని అప్రమత్తం చేయడం సులువవుతుందని తెలిపారు. పుష్కరాలు ప్రారంభమయ్యే నాటికే పూర్తిస్థాయి భద్రతా ఏర్పాట్లు పూర్తి చేస్తామని శ్రీను నాయక్ పేర్కొన్నారు.

# రాజంపేట టిడిపిలో సమన్వయం కొండకెక్కింది.. కొమ రా.

## సరిదిద్దకపోతే ఓటమి తప్పదు.. కొమరా వెంకట నరసయ్య





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 12:**

రాజంపేట అసెంబ్లీ నియోజవర్గంలో నాయకులు కార్యకర్తలు టిడిపి అభిమానుల మధ్య సమన్వయం కొండకెక్కిందని రాష్ట్ర మాజీ డైరెక్టర్ టిడిపి సీనియర్ నాయకులు కొమరా వెంకట నరసయ్య అన్నారు. శనివారం ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సీనియర్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. నియోజవర్గంలోని ఆరు మండలాల్లో పార్టీ నాయకులు కార్యకర్తలు మధ్య సమన్వయం చేయడంలో ఇన్చార్జి విఫలమైనారని పార్టీ ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి వెంటనే సమన్వయ సమావేశం ఏర్పాటు చేయాలని పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. సమన్వయ లోపం కారణంగా రాజంపేట మున్సిపాలిటీ ఓడిపోతే పార్టీ ఇన్చార్జిని తప్పక తప్పిస్తారని ఆయన చెప్పారు. పరిశీలకునుగా ఉన్న వ్యక్తి నాయకులు మధ్య విభేదాలను సమన్వయ పరచడంలో తీవ్రంగా విఫ్లమైనారని ఒక మూస ధోరణిలో ఉంటూ పరిశీల కుడు రిమోట్ కంట్రోల్ లా ఉండి కొందరికి మాత్రమే అందుబాటులో ఉండడం చాలా దురదృష్టకరమన్నారు. ఫలితంగా సమన్వయం పార్టీలో లోపించిందని చెప్పారు. పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న పనిచేసిన నాయకులకు పదవులు పనులు దూరంగా ఉన్నాయని అన్నారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుని జగన్ రెడ్డి ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేస్తే 53 రోజులు పాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో నిర్బంధిస్తే, ఆ 53 రోజుల్లో ఒక్కరోజు కూడా ఒక్క నిమిషం కూడా రోడ్డెక్కి మాట్లాడని, నిరసన తెలియజేయని వారు నేడు అధికారం చెల్లాయిస్తున్నారని ఇది చాలా బాధాకర విషయం అని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు ఉన్నం కిరణ్ స్వామి మాట్లాడుతూ ఇన్చార్జి వ్యవహార శైలిపై అధిష్టానానికి ఫిర్యాదు చేసిన స్పందన లేదని ఇతని ఎన్నికలకు వెళితే అన్ని స్థానిక ఎన్నికల్లో పరాభవం తప్పదని విమర్శించారు. పార్టీ కోఆర్డినేషన్ సమావేశం వెంటనే ఏర్పాటు చేయాలని లేకుంటే పార్టీకి వరుస పరాజయాలు తప్పవని ఆయన చెప్పారు. పార్టీలో నాయకుల మధ్య ఆరు మండలాల్లో సమన్వయం చేసే విషయంలో ఏ ఒక్కరు కృషి చేయడం లేదని ఫలితంగా ఆరు మండలాల్లో పార్టీ పరిస్థితి సమన్వయ లోపం కారణంగా బలహీనమైందని ఫలితంగా ఘోరమైన ఫలితాలు తప్పవని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు పుత్త రామచంద్రయ్య, సీనియర్ నాయకులు మామిల్లి ఈశ్వరయ్య పామూరు సుబ్రహ్మణ్యం, పార్లమెంట్ పార్టీ మాజీ కార్యదర్శి కణితం రామ్మోహన్ నాయుడు, సీనియర్ నాయకులు పసుపులేటి మల్లికార్జున, గంగ పేరూరు కృష్ణారెడ్డి, మైనార్టీ నాయకులు సయ్యద్ చాంద్ భాషా, రాచపల్లి నాయకులు మౌలాలి, మలక్కాటి పల్లి శ్రీనివాస్ రెడ్డి, పల్కూరు విజయరామయ్య, ఆడిటర్ శివానంద రాయల్, పలువురు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# మట్టి వినాయకులతోనే పర్యావరణ మనుగడ.!

**నర్సాపురం సెప్టెంబర్ 12 జనసముద్రం ప్రతినిధి ధనంజయ్**

పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం సీతారాంపురం గ్రామంలోని స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలోని ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ విభాగం ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కి శ్రీ కారం చుట్టింది. పర్యావరణానికి హాని కలిగించే చర్యలను వ్యతిరేకిస్తూ పండుగల సాంప్రదాయాల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతను చాటి చెప్పారు. మట్టి వినాయకుడు ముద్దు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయకుడు వద్దుడ అంటూ నినదించారు. పర్యావరణానికి హాని కలిగించే రంగు రంగుల కాలుష్య వినాయకుడు విగ్రహాలను వినాయక చవితి పందిళ్లలో వినియోగించ వద్దని సూచిస్తున్నారు. వినాయక చవితి ఉత్సవాలలో కాలుష్యానికి కారణమైన ప్రజలకు ఇబ్బందులు సృష్టించే పద్ధతులను పక్కనపెట్టి మట్టి గణపతిని పూజిద్దాం అని కళాశాల చైర్మన్ కె.వి సత్యనారాయణ, ట్రెజరర్ కేవీవెంకటేశ్వర స్వామి, డైరెక్టర్




అడ్డాల శ్రీహరి, కళాశాల మెంబర్ పి వెంకటేశ్వర రావు, ప్రిన్సిపాల్ ఏ గోపీచంద్, ఏ ఐ అండ్ ఎం ఎల్ విభాగాధిపతి బొమ్మ రామకృష్ణ తదితరులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏ ఐ అండ్ ఎం ఎల్ విభాగం లోని అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి మరియు విద్యార్థిని విద్యార్థులకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. మట్టి వినాయకుడు విగ్రహాలను పూజించాలని స్వర్ణాంధ్ర కళాశాల పిలుపు ఇచ్చింది.






# నెల్లూరులో 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ ప్రారంభం

**- అత్యవసర వైద్య సేవలకు క్రిటికల్ కేర్ బ్లాక్ ఎంతో ఉపయోగకరం :**
**జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు**



**నెల్లూరు, సెప్టెంబర్ 12: జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు నగరంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రూ.23.75 కోట్ల వ్యయంతో నిర్మించిన 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్‌ను జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ స్థానిక నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రారంభించారు.

రాష్ట్రవ్యాప్తంగా నిర్మించిన క్రిటికల్ కేర్ బ్లాకుల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవాడలో నిర్వహించగా, గౌరవ కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తదితరులు పాల్గొని రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన క్రిటికల్ కేర్ సదుపాయాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని నెల్లూరు క్రిటికల్ కేర్ ఆస్పత్రి నుంచి అధికారులు, ప్రజాప్రతినిధులు, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది వర్చువల్ విధానంలో వీక్షించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,క్రిటికల్ కేర్ బ్లాక్ అందుబాటులోకి రావడం నెల్లూరు జిల్లా ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన అవకాశమని అన్నారు. రోడ్డు ప్రమాదాలు, ముఖ్యంగా అర్ధరాత్రి వేళ చోటుచేసుకునే ప్రమాదాలు, అత్యవసర కాన్పులు, చిన్నపిల్లలకు తక్షణ వైద్య చికిత్స, గుండెపోటు, ఇతర తీవ్ర అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న రోగులకు అత్యవసర, సమగ్ర క్రిటికల్ కేర్ వైద్య సేవలు అందించేందుకు ఈ భవనం ఎంతో దోహదపడుతుందని తెలిపారు.

అత్యవసర పరిస్థితుల్లో రోగులకు సకాలంలో మెరుగైన వైద్య చికిత్స అందించడం అత్యంత కీలకమని, అందుకు అవసరమైన ఆధునిక వైద్య మౌలిక వసతులు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులోకి రావడం సంతోషకరమైన విషయమన్నారు. క్రిటికల్ కేర్ సేవలను మరింత బలోపేతం చేయడంలో ఈ భవనం కీలకపాత్ర పోషిస్తుందని, నెల్లూరు జిల్లా వైద్య చరిత్రలో ఇది ఒక గొప్ప సంస్కరణగా నిలుస్తుందని జాయింట్





కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజా సంక్షేమంతో పాటు అభివృద్ధికి పెద్దపీట వేస్తూ అనేక కార్యక్రమాలను పెద్దఎత్తున చేపడుతోందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు అనుకూల వాతావరణాన్ని కల్పిస్తూ పెట్టుబడులను ఆకర్షించడం, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం, ప్రజలకు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం వంటి కార్యక్రమాలను ప్రభుత్వం వేగంగా ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు.

జాతీయ స్థాయిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అందిస్తున్న సహకారంతో ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగం పుంజుకున్నాయని గిరిధర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో కూడా కోట్లాది రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పెద్దఎత్తున చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, వైద్య సదుపాయాలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం మరింత చేరువ అవుతుందని ఆయన అన్నారు. 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ నెల్లూరు జిల్లా ప్రజలకు అత్యవసర సమయాల్లో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో వైద్య రంగంలో మౌలిక వసతులను బలోపేతం చేస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వైద్యాధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే. మాధవి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, వైద్యులు, వైద్య సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిమ్మలపాడు కాల్‌సైట్ మైనింగ్‌పై నలుగురు సభ్యుల కమిటీ విచారణ

**- పీసా తీర్మానం నుంచి రైతుల భూముల వరకు..**
**ఏపీఎండీసీపై గ్రామస్తుల ఫిర్యాదులు**
**- అక్రమ మైనింగ్‌ను నిలిపివేసి గ్రామ సొసైటీకి మైనింగ్ హక్కులు కల్పించాలని డిమాండ్**

**అనంతగిరి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 12**

అనంతగిరి మండలం నిమ్మలపాడు ప్రాంతంలో కొనసాగుతున్న కాల్‌సైట్ మైనింగ్‌పై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నలుగురు సభ్యులతో కూడిన కమిటీ శుక్రవారం సమగ్ర విచారణ చేపట్టింది. జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా మైనింగ్ అధికారి, మండల తహసీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సభ్యులుగా ఉన్న ఈ కమిటీ నిమ్మలపాడు గ్రామస్తులు, రైతులు, సంబంధిత వర్గాల నుంచి వివరాలు సేకరించింది. మైనింగ్‌కు సంబంధించిన అనుమతులు, పీసా గ్రామసభ తీర్మానాలు, పంచాయతీ తీర్మానం, రైతుల భూములకు సంబంధించిన పరిహారం, మైనింగ్ వల్ల వ్యవసాయ భూములకు జరుగుతున్న నష్టం, ఏపీఎండీసీ నిర్వహిస్తున్న లీజులు, టెండర్లు, గ్రామానికి రావాల్సిన ఆదాయం తదితర అంశాలపై గ్రామస్తులు కమిటీ ముందు తమ అభ్యంతరాలను, ఫిర్యాదులను స్పష్టంగా వెల్లడించారు. పీసా తీర్మానం విషయంలో తీవ్ర అభ్యంతరాలు గతంలో జరిగిన పీసా తీర్మానం సరైన విధానంలో జరగలేదని, గ్రామంలోని మెజార్టీ సభ్యుల సమక్షంలో ప్రజాస్వామ్యబద్ధంగా తీర్మానం ఆమోదం పొందలేదని గ్రామస్తులు కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. తీర్మానం దొంగచాటుగా జరిగినట్లుగా తమకు అనుమానాలు ఉన్నాయని, వాస్తవాలను పూర్తిస్థాయిలో విచారించాలని కోరారు. అలాగే మైనింగ్‌కు సంబంధించి పంచాయతీ తీర్మానం కూడా లేదని కమిటీకి ఫిర్యాదు చేశారు.

**రైతులకు పరిహారం, బ్లాస్టింగ్‌పై ఆందోళన**

మైనింగ్ కార్యకలాపాల కారణంగా తమ వ్యవసాయ భూములు తీవ్రంగా నష్టపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బ్లాస్టింగ్ సమయంలో పెద్ద పెద్ద రాళ్లు వ్యవసాయ భూములపై పడుతున్నాయని, పంటలకు మరియు భూములకు నష్టం కలుగుతోందని తెలిపారు. ఏపీఎండీసీ నుంచి భూములు కోల్పోతున్న లేదా నష్టపోతున్న రైతులకు సరైన రీతిలో నష్టపరిహారం అందడం లేదని కమిటీ ముందు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా సుమారు 20 ఎకరాల మేర జిరాయితి భూములు ఉన్న రైతులకు ఇప్పటివరకు ఏపీఎండీసీ నుంచి తగిన చెల్లింపులు జరగలేదని గ్రామస్తులు ఆరోపించారు. రైతుల భూములు, జీవనోపాధి, వ్యవసాయంపై మైనింగ్ ప్రభావాన్ని ప్రభుత్వం




ప్రత్యేకంగా పరిశీలించి న్యాయం చేయాలని కోరారు.

**ఒక వ్యక్తికి లీజు ఇవ్వడంపై గ్రామస్తుల అభ్యంతరం**

మైనింగ్‌కు సంబంధించిన టెండర్లు ఒక వ్యక్తికి అనుకూలంగా ఉండే విధంగా ఇచ్చారని గ్రామస్తులు కమిటీకి ఫిర్యాదు చేశారు. ఈ విధంగా వ్యక్తిగతంగా లీజులు ఇవ్వడం వల్ల గ్రామ ప్రజలు ఆర్థికంగా, వ్యవసాయపరంగా తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.

అక్రమంగా లేదా నిబంధనలకు విరుద్ధంగా ఇచ్చినట్లు తేలిన టెండర్లు, లీజులను ఏపీఎండీసీ వెంటనే రద్దు చేసి, మైనింగ్ హక్కులను గ్రామ సొసైటీకి కల్పించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. గ్రామ సొసైటీ ద్వారా మైనింగ్ నిర్వహించడం వల్ల గ్రామ ప్రజలకు ఉపాధి, ఆదాయం, అభివృద్ధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఒక వ్యక్తికి మైనింగ్ లీజు ఇవ్వడం వల్ల గ్రామస్తుల్లో విభజనలు ఏర్పడి, వర్గాల మధ్య గొడవలు పెరగడం తప్ప గ్రామానికి చెప్పుకోదగ్గ అభివృద్ధి జరగలేదని వారు కమిటీ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి రావాల్సిన 20 శాతం రాయల్టీ ఎక్కడ?

ఇప్పటివరకు నిమ్మలపాడు ప్రాంతంలో జరిగిన మైనింగ్ ద్వారా వచ్చిన ఆదాయంలో, సమతా తీర్పు నేపథ్యంలో పంచాయతీకి రావాల్సిన 20 శాతం రాయల్టీ విషయాన్ని కూడా గ్రామస్తులు కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. తమకు అందిన సమాచారం ప్రకారం ఇప్పటివరకు పంచాయతీకి ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని వారు ఆరోపించారు. దీనిపై అధికారిక రికార్డులను పరిశీలించి, వాస్తవ పరిస్థితిని నివేదికలో స్పష్టంగా నమోదు చేయాలని కోరారు.

మైనింగ్‌ను నిలిపివేసి వాస్తవాలను ప్రభుత్వానికి నివేదించాలి మైనింగ్ వల్ల తమకు జరుగుతున్న నష్టాలను అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించి, గ్రామ ప్రజల వాదనలను పరిగణనలోకి తీసుకోవాలని నిమ్మలపాడు, రాలాగారు, కరకవలస ప్రాంతాల ప్రజలు కోరారు. అక్రమంగా మైనింగ్ జరుగుతున్నట్లు తేలితే వెంటనే కార్యకలాపాలను నిలిపివేసి, బాధిత రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 244 పరిధిలోని గిరిజన ప్రాంతాల్లో పీసా గ్రామసభల నిబంధనలను పాటిస్తూ, గ్రామ ప్రజల సమ్మతి మరియు చట్టపరమైన ప్రక్రియలను పూర్తిగా పరిశీలించిన తర్వాతే మైనింగ్‌పై నిర్ణయం తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

మైనింగ్ కారణంగా తమ వ్యవసాయ భూములు, పంటలు, జీవనోపాధి, గ్రామ వాతావరణం దెబ్బతింటున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రజల అభిప్రాయాలను పక్కన పెట్టి మైనింగ్ కొనసాగించడం సరికాదని వారు స్పష్టం చేశారు.

కమిటీ వాస్తవాలను నిష్పక్షపాతంగా నమోదు చేసి జిల్లా కలెక్టర్‌కు, ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందించాలని, ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని నిమ్మలపాడు ప్రాంత గ్రామస్తులు కోరారు. మైనింగ్ కొనసాగించడమే లక్ష్యంగా కాకుండా, గిరిజన గ్రామాల హక్కులు, రైతుల భూములు, ప్రజల జీవనోపాధి మరియు చట్టబద్ధమైన గ్రామసభ ప్రక్రియలకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు.

నిమ్మలపాడు కాల్‌సైట్ మైనింగ్‌పై జరిగిన ఈ విచారణతో గ్రామస్తులు లేవనెత్తిన ఆరోపణలు, రైతుల సమస్యలు, మైనింగ్ అనుమతులు, లీజులు, పీసా గ్రామసభలు, పంచాయతీ ఆదాయం తదితర అంశాలపై అధికారికంగా వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## దళితవాడలో వినాయక మట్టి విగ్రహాల పంపిణీ



జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.12.

మండలంలోని కౌతవరం చిన దళితవాడలో ప్రముఖ సినీ నిర్మాత చల్లపల్లి అమర్ ప్రసాద్ వితరణతో మట్టి వినాయక విగ్రహాలను శనివారం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకొని అన్ని గ్రామాల్లో మట్టి వినాయక విగ్రహాలను అందించి... సనాతన ధర్మాన్ని ముందుకు తీసుకెళ్లాలని అమర్ ప్రసాద్ కోరారు. అమర్ ప్రసాద్ ఆర్థిక సాయంతో వందలాది మందికి ఈ విగ్రహాలను ఇవ్వటం వల్ల పర్యావరణానికి మేలు చేకూరుతుందని స్థానిక రామాలయ కమిటీ చైర్మన్ మద్దాల జగన్ పేర్కొన్నారు.

## శ్రీ వేంకటేశ్వరుని సన్నిధిలో భక్తకోటి రద్దీ.





జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.12.

మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు శనివారం భక్తజనం బారులు తీరటంతో ఆలయ ప్రాంగణమంతా రద్దీగా మారింది. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తి ప్రపత్తులతో తీర్చుకున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన వేలాది మంది భక్తులకు భారీ అన్న సమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆర్థిక సాయంతో జరిగిందని నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ తెలిపారు. వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాల్ని స్వీకరించారన్నారు.



తొలుత స్వామివారికి విశేషాభిషేకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారి దర్శనానికి అధికసంఖ్యలో భక్తులు బారులు తీరారు. స్వామివారు సర్వ పుష్పాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు.

## కొయ్యూరు మండలంలో ఫొటో ఎలక్టోరల్ రోల్స్ ప్రచురణ



జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 12

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ఫొటో ఎలక్టోరల్ రోల్స్‌ను శుక్రవారం ప్రచురించారు. మండలంలోని మొత్తం 14 ఎంపీటీసీ సెగ్మెంట్లకు సంబంధించిన ఓటర్ల జాబితాలను ప్రచురణకు అందుబాటులోకి తీసుకువచ్చారు.మండలంలో మొత్తం 43,711 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. 14 ఎంపీటీసీ సెగ్మెంట్ల వారీగా ఓటర్ల వివరాలను కూడా సంబంధిత అధికారులు విడుదల చేశారు.ఇదిలా ఉండగా, సెప్టెంబర్ 15న డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ జాబితాను ప్రచురించనున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే సెప్టెంబర్ 15 నుంచి 19వ తేదీ వరకు ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలు, సర్క్యులర్‌లో పేర్కొన్న ప్రకారం తదుపరి ప్రక్రియ కొనసాగనుంది.ఓటర్లు, రాజకీయ పార్టీలు మరియు సంబంధిత ప్రజలు ప్రచురితమైన జాబితాలను పరిశీలించి, అవసరమైన మార్పులు, అభ్యంతరాలు ఉంటే నిర్ణీత గడువులోగా సంబంధిత అధికారులకు తెలియజేయాలని అధికారులు సూచించారు.

## అభివృద్ధే ప్రాంతాల ప్రగతికి సోపానాలు..!

### పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శ్రీకారం..!

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి/దుర్గి/రెంటచింతల, సెప్టెంబర్ 12;



అభివృద్ధే ప్రాంతాల ప్రగతికి సోపానాల అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు.

శనివారం కారంపూడి మండలంలో పర్యటించిన ఆయన రూ. 42 లక్షతో నూతనంగా నిర్మించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల నందు రూ. 50 లక్షలతో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించారు. ముందుగా శ్రీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థాన కమిటి ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొన్నారు. ఆ తరువాత దుర్గి మండలంలోని అడిగొప్పల శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారి దేవస్థానం ప్రాంగణంలో దేవాదాయ ధర్మదాయ శాఖ నిధులు రూ. 70 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న వాటర్ ఓవర్ హెడ్ ట్యాంకు, నీటి సంపు నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అక్కడి నుంచి రెంటచింతల మండలంలో రూ. 1.90 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## పేదలకు నిరంతర వైద్య సేవలు అందించడమే కూటమి : ప్రభుత్వం లక్ష్యం

### !ఎమ్మెల్యే, రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి. పాశిం. సునీల్ కుమార్,

నెల్లూరు, సెప్టెంబర్ 12, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

పేదలకు నిరంతరం వైద్య అర్యోగ సేవలు అందుబాటులో ఉండే విదంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి. పాశిం. సునీల్ కుమార్ స్పష్టంచేశారు. ఆయన శనివారం గూడూరు పట్టణంలోని ప్రభుత్వం ఏరియా హాస్పిటల్ లో ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మౌలిక వసతుల పథకం కింద.గూడూరు ఏరియా హాస్పిటల్ నందు 1 కోటి 25 లక్షల రూపాయలతో నిర్మించిన సమగ్ర ప్రజా ఆరోగ్య పరీక్ష కేంద్రం ( పీహెచ్ఎల్ ) ను డాక్టర్ పాశం సునీల్ కుమార్ శాసన సభ్యులు మరియుటిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రారంబించారు.

**అనంతరం మాట్లాడుతూ.**

ఇక్కడ ఉన్నటువంటి హాస్పిటల్ లో ఏదైనా అభివృద్ధి జరిగింది అంటే అది కేవలం చంద్రబాబు నాయుడు హయాంలో మాత్రమేన్నారు .కెంద్రప్రభుత్వం22కేంద్రాలనుకేటాయించిందని,



ఇందులో 10 అత్యవసర కేంద్రాలను 12 సమగ్ర ప్రజా ఆరోగ్య ప్రయోగశాలను ఈ రోజు కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు జె పి నడ్డా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు , రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మాత్యులు సత్యకుమార్ యాదవ్ ప్రారంభిస్తున్నారు.

అందులో భాగంగానే ఈ రోజు ఇక్కడ పాల్గొని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ ల్యాబ్ లో థైరాయిడ్, క్యాన్సర్ హార్మోన్ టెస్ట్ లు, హార్ట్ కి సంబంధించిన పరీక్షలు చేస్తారని అన్నారు.

ఈ ల్యాబ్ వలన చుట్టూ ప్రక్కల ప్రాంతాల ప్రజలకు చాలా ఉపయోగం ఉంటుంది కావున ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు.గత ప్రభుత్వం లో హాస్పిటల్ అభివృద్ధికి ఒక్క రూపాయిఖర్చుచేయలేదు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 16 లక్షలతో హాస్పిటల్ చుట్టూ కాంపౌండ్ వాల్ ను ఏర్పాటు చేశాం. అలాగే 33 లక్షలతో టాయిలెట్స్ మరమ్మత్తులను చేసాం అని అన్నారు.

21 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేస్తున్న నూతన ఏరియా హాస్పిటల్ ను కూడా చంద్రబాబు నాయుడు హయాంలోనే పూర్తి చేసి త్వరలో ప్రజలకు అంకితం చేస్తామ న్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు, ఆర్డీఓ హాస్పిటల్ సూపర్ డెంట్.మున్సిపాలిటీకమిషనర్.తదితరులు పాల్గొన్నారు..

## గుడివాడ రైల్వే గేట్ల ఫ్లైఓవర్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.12.

భీమవరం బైపాస్ రోడ్డు వైపు పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష

డిసెంబర్ నాటికి భీమవరం వైపు ఫ్లైఓవర్ పై రాకపోకలు ప్రారంభం:అధికారులు వెల్లడి

రైల్వే అనుమతుల జాప్యంతోనే నిర్మాణం ఆలస్యం: ఎమ్మెల్యే రాము

గుడివాడలో రైల్వే గేట్లపై నిర్మితమవుతున్న ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రధానంగా భీమవరం బైపాస్ రోడ్డు వైపు జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించిన ఆయన.. సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

భీమవరం రోడ్డు వైపు ఫ్లైఓవర్‌పై డిసెంబర్ నాటికి సర్వీసులు ప్రారంభించేలా పనులు కొనసాగుతున్నాయని అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. సర్వీస్ రోడ్డు నిర్మాణానికి ఉన్న ఇబ్బందులను ఎమ్మెల్యే రాము గుర్తించి.. వాటిని త్వరితగతిన పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు.

ఫ్లైఓవర్ బ్రిడ్జి పూర్తయితేనే గుడివాడలో ప్రధాన



ట్రాఫిక్ సమస్యలకు గణనీయమైన పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. రైల్వే గేట్ల వద్ద అవసరమైన అనుమతుల ప్రక్రియలో జాప్యం కారణంగానే నిర్మాణ పనులు ఆలస్యమయ్యాయని తెలిపారు.

డిసెంబర్‌లోపు భీమవరం బైపాస్ రోడ్డులో బ్రిడ్జి పనులను పూర్తి చేసి రాకపోకలకు అనుమతులు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. బ్రిడ్జికి ఇరువైపులా సర్వీస్ రోడ్లను నిర్మిస్తున్నామని, సర్వీస్ రోడ్డు నిర్మాణానికి ముందుగానే డ్రైనేజీ, పరిసర ప్రాంతాల్లో వాటర్ పైప్‌లైన్ పనులను కూడా పూర్తి చేస్తున్నామని తెలిపారు.

రైల్వే గేట్ల వద్ద వాహనదారులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఫ్లైఓవర్ పనులను వేగవంతం చేస్తున్నామని ఎమ్మెల్యే రాము అన్నారు. "డిసెంబర్‌లోపు భీమవరం బైపాస్ వైపు ఫ్లైఓవర్ పనులు పూర్తి చేసి రాకపోకలుప్రారంభించేలాచర్యలుతీసుకుంటున్నాం. సర్వీస్ రోడ్ల నిర్మాణంలో ఉన్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు స్పష్టంగా సూచించాం. ఫ్లైఓవర్‌తో పాటు డ్రైనేజీ, వాటర్ పైప్‌లైన్ వంటి అవసరమైన పనులను కూడా ముందుగానే పూర్తి చేస్తున్నాం. ఈ బ్రిడ్జి పూర్తయితే గుడివాడలో ట్రాఫిక్ సమస్యకు గణనీయంగా పరిష్కారం లభిస్తుంది" అని ఎమ్మెల్యే రాము తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, ఎన్ హెచ్ డి ఈ సత్యనారాయణ రావు, మున్సిపల్ కమిషనర్ మనోహర్ ఎన్ హెచ్ ఏఈ శరత్, టిడిపి నాయకులు ముళ్ళపూడి రమేష్ చౌదరి తదితరులు పాల్గొన్నారు

## మండలాల వారీగా భూముల రీవెరిఫికేషన్ డేటా వెల్లడించాలి

### : మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి డిమాండ్

**- నెల్లూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి**

**- 27 నెలలుగా భూముల రిజిస్ట్రేషన్లు ఫ్రీజ్ చేసి రైతులను వేధిస్తున్నారు**

**- భూముల రీవెరిఫికేషన్ పేరుతో పేద రైతులను ఇబ్బంది పెడుతున్నారు**

**- రీవెరిఫికేషన్‌లో ఎన్ని దరఖాస్తులు.. ఎన్ని తిరస్కరణలు? లెక్కలు చెప్పాలి**

**- వైఎస్ జగన్ భూ సంస్కరణలకే కొనసాగింపు.. చంద్రబాబు క్రెడిట్ చోరీ**

**- పారదర్శకత లోపించడం వల్ల క్షేత్రస్థాయిలో మధ్యవర్తుల జోక్యం**

**- రైతులు ఏసీబీని ఆశ్రయించాల్సిన పరిస్థితులకు చంద్రబాబే కారణం**

నెల్లూరు, సెప్టెంబర్ 12, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

రీవెరిఫికేషన్ పేరుతో ప్రభుత్వం చేపట్టిన ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను మండలాలవారీగా ప్రజల ముందు పెట్టాలని నెల్లూరు జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. నెల్లూరులోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వెన్నుపోటు కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి రీవెరిఫికేషన్ పేరుతో భూముల రిజిస్ట్రేషన్లను ఫ్రీజ్ చేసి గత 27 నెలలుగా పేద రైతులను తీవ్ర మనోవేదనకు గురిచేస్తున్నారని ఆరోపించారు. వైఎస్ జగన్ పేద రైతులకు భూములపై యాజమాన్య హక్కులు కల్పించేలా తీసుకొచ్చిన భూ సంస్కరణలను సీఎం చంద్రబాబు ప్రభుత్వం నిలిపివేసి, ఇప్పుడు అదే హక్కులను తమ ఘనతగా చెప్పుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. రీవెరిఫికేషన్‌లో భాగంగా ఇప్పటివరకు ఎన్ని అప్లికేషన్లు వచ్చాయి, ఎన్ని రిజెక్ట్ అయ్యాయి, ఎన్ని అప్పీల్స్ అప్రూవ్ అయ్యాయి, ప్రజాప్రతినిధుల నుంచి ఎన్ని రికమెండేషన్లు వచ్చాయో ప్రజలకు చెప్పాలని, మండలాల వారీగా, జిల్లాల వారీగా పూర్తి డేటాను బహిరంగపరచాలని ఆయన డిమాండ్ చేశారు. రీవెరిఫికేషన్ నాటకంతో రాష్ట్రంలోని లక్షలాది మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ,



మైనారిటీ రైతులకు జరుగుతున్న మోసాన్ని ప్రజల ముందుంచారు.

వైఎస్‌జగన్ భూ సంస్కరణలనే కొనసాగిస్తూ, చంద్రబాబు క్రెడిట్ చోరీ వైఎస్ జగన్ పేదవాడికి భూమిపైసంపూర్ణయాజమాన్యహక్కులు కల్పించాలనే ఆలోచనతో భూ సంస్కరణలు తీసుకొచ్చారు. అసలు అసైన్‌దారు లేదా అతని చట్టబద్ధ వారసులు 20 సంవత్సరాలుగా భూమిని అనుభవిస్తూ, వారి పేర్లతో రికార్డులు ఉంటే వారికి యాజమాన్య హక్కులు కల్పించే విధానం తీసుకొచ్చాం. వీఆర్వో, తహసీల్దార్ స్థాయిలో నూటికి నూరు శాతం రికార్డులు, భూమి, అనుభవదారుడిని వెరిఫై చేయాలని,ఆర్డీవో స్థాయిలో 10 శాతం భూములను పరిశీలించేలా స్పష్టమైన విధానం పెట్టాం. అయినా వైఎస్ జగన్ ప్రభుత్వంలో వెరిఫికేషన్ జరగలేదని సీఎం చంద్రబాబు దుష్ప్రచారం చేస్తున్నారు. ఇప్పుడు 27 నెలలు కాలయాపన చేసి, అదే విధానాన్ని కొనసాగిస్తూ తామే పేదలకు హక్కులు కల్పిస్తున్నట్లుగా చెప్పుకోవడం క్రెడిట్ చోరీ తప్ప మరొకటి కాదు. వైఎస్ జగన్ తీసుకొచ్చిన భూ సంస్కరణలను వెంటనే అమలు చేసి, అర్హులైన పేద రైతులకు వారి భూములపై హక్కులు కల్పించాలని వైఎస్సార్సీపీ డిమాండ్ చేస్తోంది.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పేదవాడి పక్షాన నిలబడి చట్టబద్ధమైన హక్కులు కల్పిస్తే, సీఎం చంద్రబాబు మాత్రం ఆ హక్కులను కాలరాస్తూ రైతులను రోడ్డున పడేశారు.

వైఎస్ జగన్ కి మంచి పేరు రాకూడదనే చంద్రబాబు అధికారంలోకి రాగానే రీవెరిఫికేషన్ పేరుతో రిజిస్ట్రేషన్లను ఫ్రీజ్ చేసి, గత 27 నెలలుగా పేద రైతులను తీవ్ర మనోవేదనకు గురిచేస్తున్నాడు. గత వైఎస్ జగన్ ప్రభుత్వంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా, అధికారులే నేరుగా క్షేత్రస్థాయిలో పరిశీలించి భూములను సుమోటోగా 22ఏ నుంచి తొలగించి శాశ్వత పట్టాలు అందజేస్తే, సీఎం చంద్రబాబు మాత్రం కక్షగట్టి ఆ ప్రక్రియను అడ్డుకున్నారు. కేవలం వైఎస్ జగన్ మంచి పేరు వస్తుందనే దుర్మార్గపు ఆలోచనతోనే, ఈ రెండేళ్ల కాలంలో పేదల ఆస్తుల మీద హక్కులు లేకుండా చేసి, వారిని మళ్లీ కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిరిగే దుస్థితికి నెట్టేశారు.

మండలాల వారీ డేటాను ప్రభుత్వం బహిరంగ పరచాలి

రీవెరిఫికేషన్‌లో భాగంగా ఇప్పటివరకు ఎన్ని అప్లికేషన్లు వచ్చాయి, ఎన్ని రిజెక్ట్ అయ్యాయి అనేది పూర్తి స్థాయిలో మండలాల వారీ డేటాను ప్రభుత్వం బహిరంగపరచాలి. సీఎం చంద్రబాబు చెప్పే లెక్కలకు, రెవెన్యూ మంత్రి చెప్పే దానికి మధ్య లక్షల ఎకరాల తేడా ఉండటమే ఈ ప్రభుత్వ మోసానికి నిదర్శనం. ఈ రీవెరిఫికేషన్ ప్రక్రియ పారదర్శకంగా జరగడం లేదు కాబట్టే, క్షేత్రస్థాయిలో మళ్లీ మధ్యవర్తుల జోక్యం పెరిగి రైతులు ఏసీబీని ఆశ్రయించాల్సిన పరిస్థితులు వచ్చాయి. వైఎస్ జగన్ ప్రతిష్టాత్మకంగా తెచ్చిన భూసంస్కరణల వల్ల రాష్ట్రవ్యాప్తంగా సుమారు 15.21 లక్షల మంది పేద రైతులకు 27.41 లక్షల ఎకరాలపై పూర్తి యాజమాన్య హక్కులు దక్కాయి. కానీ, సీఎం చంద్రబాబు మాత్రం తన జీవితాంతం అబద్ధాలతోనే కాలం గడుపుతూ, తామే కొత్తగా ఏదో చేశామని చెప్పడానికి క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారు. పేదల సంక్షేమాన్ని విస్మరించి, కేవలం రాజకీయ లబ్ధికోసం ప్రభుత్వ పథకాలపై బురదజల్లుతున్నారే తప్ప, పేదవాడికి భూమి మీద శాశ్వత భద్రత కల్పించాలనే మనసు వీరికి ఎప్పటికీ రాదు. ఇప్పటికైనా అబద్ధపు ప్రచారాలు, కాలయాపన చర్యలు మాని, వైఎస్ జగన్ అమలు చేసిన మంచి విధానాలను కొనసాగించి పేద రైతులను ఆదుకోవాలి. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఆగ్రహాన్ని మూటగట్టుకోవాల్సి వస్తుందని కాకాణి గోవర్ధన్ రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# అక్రమార్కులకు అండ.. గిరిజనులకు గండం..!





**- మండలంలో రెవెన్యూ నిద్ర, వలసదారులకు దర్జా, స్థానికులకు శిక్ష...**

**- కొయ్యూరు గిరిజన ప్రాంతాల్లో చట్టాలు ఎవరి కోసం పనిచేస్తున్నాయి-ప్రజా గర్జన వినోద్**

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 12**

అల్లూరి జిల్లా కొయ్యురు మండలం లో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం తో తాతల కాలం నుంచి నమ్ముకున్న నేలను కాపాడుకోవాలని చూస్తే అధికారులు విరుచుకుపడతారు.. అదే బయటి ప్రాంతాల నుంచి వచ్చి భూములను కబ్జా చేస్తుంటే మాత్రం అధికారులకు కళ్లు మూతపడతాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలంలో ప్రస్తుతం ఇదే పరిస్థితి దాపురించింది. స్థానిక గిరిజనుల హక్కులను కాపాడాల్సిన రెవెన్యూ యంత్రాంగం, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో ప్రభుత్వ భూములు అక్రమార్కుల పాలువుతున్నాయి.

వలసదారులకు'రెడ్ కార్పెట్':

పాడేరు ఏజెన్సీపరిధిలోని కొయ్యూరు మండలంలోకి బయట ప్రాంతాల నుంచి వచ్చి వలస కూలీలుగా స్థిరపడిన కొందరు వ్యక్తులు ప్రభుత్వ,అటవీ భూములను అక్రమంగా ఆక్రమించుకుంటున్నారు. గజాల కొద్దీ భూమిని ఆక్రమించి కట్టడాలు నిర్మిస్తున్నా,వ్యవసాయభూములుగామార్చుకుంటున్నా అధికారులు కనీసం ఆ వైపు చూడడం లేదు. ఈ అక్రమ ఆక్రమణల వెనుక లక్షల రూపాయల చేతులు మారాయనే ఆరోపణలు గిరిజనుల నుంచి బలంగా వినిపిస్తున్నాయి. ప్రజాప్రతినిధులు కూడా ఓటు బ్యాంకు, స్వార్థ ప్రయోజనాల కోసం ఈ అక్రమాలను చూసీచూడనట్లు వదిలేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

గిరిజనుడు సెంటు ఆక్రమిస్తే..!రచ్చ రచ్చ! ఇదే మండలంలో తాతముత్తాతల నుంచి ఈ నేలనే నమ్ముకుని బతుకుతున్న ఒక పేద గిరిజనుడు తన అవసరం కోసం సెంటు భూమి ఆక్రమించినా లేదా చిన్న గుడిసే వేసుకున్నా.. రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు క్షణాల్లో ప్రత్యక్షమవుతారు. నోటీసులు ఇవ్వడం, బెదిరించడం, వెంటనే ఆ భూమిని స్వాధీనం చేసుకోవడం లాంటి చర్యలతో హడావుడి చేస్తారు. వలసదారుల అక్రమాలకు లేని చట్టాలు, గిరిజనుల దగ్గరకు వచ్చేసరికి మాత్రం చురుగ్గా పనిచేస్తుండడం వెనుక ఉన్న అసలు కారణం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

ఇప్పటికైనా స్పందించేనా..?

ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరుల ఆక్రమణలను అడ్డుకోవడానికి ప్రత్యేక చట్టాలు (1/70 చట్టం) ఉన్నప్పటికీ, కొయ్యూరు రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంవల్ల అవి కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఈ ద్వంద్వ నీతికి స్వస్తి పలికి, తక్షణమే ఉన్నతాధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది. కొయ్యూరుమండలంలోఅక్రమంగా ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములను సర్వే చేసి, వలసదారుల అక్రమ కట్టడాలను తొలగించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘాలు, స్థానికులు తీవ్ర స్థాయిలో డిమాండ్ చేస్తున్నారు.

# మీసం మెలేసి జూలకంటి సవాల్..!

**- మగాడివైతే వరికపూడిశెలపై చర్చకు సిద్ధమా పిన్నెల్లి..?**

**- స్థానిక ఎన్నికల్లో రౌడీయిజం చూపితే తాటతీస్తాం..!**

**- అభివృద్ధికి పెద్దపీట.. అరాచకంపై ఉక్కుపాదం..!**

**- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి**





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 12 :**

మీసం మెలేసి సవాల్ చేస్తున్న మాచర్ల నియోజకవర్గంలో రెండేళ్ల కూటమి పాలనకు..ఐదేళు సాగించిన వైసీపీ రాక్షస పాలనపై చర్చకు సిద్ధామా అంటూ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ధ్వజమెత్తారు. శనివారం నెహ్రూనగర్ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లిపై కీలక వ్యాఖ్యలు చేశారు. వరికపూడిశెల ప్రాజెక్ట్ నిర్మాణంపై అసత్య ప్రచారాలు మానుకుని.., మాగాడివైతే.. నీకు దమ్ముంటే మీ హయంలో తెచ్చిన అనుమతులతో నువ్వు రా.., మా ప్రభుత్వంలో మేము తీసుకొచ్చిన అనుమతులు..., ఇచ్చిన నిధులతో నేను వస్తా.. రైతుల సమక్షంలో చర్చకు కుర్చుందామని తెగేసి చెప్పారు. అటవీశాఖ అనుమతులు వస్తే సరిపోవు అని.., పర్యావరణ, కృష్ణా రివర్ బోర్డు, పక్క రాష్ట్రాల అంగీకార పత్రాలు, కేంద్ర జలవనరుల శాఖ అనుమతులు ఇలా అనేక అనుమతులను దాటుకుని ప్రాజెక్ట్ నిర్మాణానికి అడుగులు పడుతున్నాయని చెప్పారు. ఇప్పటికే ఫారెస్ట్ క్లియరెన్స్ కు రూ. 14.05 కోట్లు.., భూ సేకరణకు రూ.63.14 కోట్ల నిధులను ప్రాధమికంగా ఖర్చు చేశామన్నారు. భూటకపు భూమి పూజలతో, శంకుస్థాపనలతో రెండు దశాబ్ధాలుగా నమ్మి ఓటేసి గెలిపించిన ప్రజలను వంచించిన నీచుడెవరో అందిరికీ తెలుసన్నారు. రైతుల కోసం జూలకంటి దుర్గాంబ జెర్రివాగు లిఫ్ట్ ఇరిగేషన్ తీసుకొస్తే.., వ్యాపార వనరుగా మల్చుకుని నీళ్ల అమ్ముకున్న ఘనుడివి నువ్వు కాదా పిన్నెల్లి అని ఆరోపించారు. అనుపు, కొప్పునూరు, ధర్మవరం , పేటసన్నెగండ్ల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ మూలన పెట్టి, కమిషన్ల కోసం కక్కుర్తిపడింది నీవు కాదా కాదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తారు.

రూ.850 కోట్లతో జల్ జీవన్ మిషన్, రూ. 160 కోట్లతో అమృత్ స్కీం పథకాలు ద్వారా గ్రామీణ, పట్టణ తాగునీటికి పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని, ఒక్కసారి గ్రామాల్లోకి తిరిగితే అర్థమౌతోందని పేర్కొన్నారు. మాటలతో మభ్యపెట్టడాలు, భుజాలు నిమిరి గొంతులు కొయ్యడం తనకు చేతకాదని, నవులూరి చెన్నారెడ్డిని నమిలిమింగింది ఎవరో ప్రజలందరికీ తెలుసున్నారు. కష్టపడి పని చేసిన కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలందరికీ తగిని న్యాయం చేస్తానని.., అది నీలాంటి నీచ రాజకీయాలు చేసే వ్యక్తులు విమర్శిస్తే తాను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు.

**స్థానిక ఎన్నికల్లో రౌడీయిజం చూపితే తాటతీస్తాం..!**

రానున్న స్థానిక ఎన్నికల్లో నియోజకవర్గంలో రౌడీయిజం చేయాలని చూస్తే తాటతీస్తామని పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని, వైసీపీ నాయకులను ఉద్దేశించి ఎమ్మెల్యే జూలకంటి హెచ్చరించారు. రెచ్చిపోయి, ఎన్నికల్లో అలజడులు సృష్టిస్తే.., చూస్తూ ఊరుకోమని..చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తేల్చి చెప్పారు. గుండాయిజానికి వచ్చినా.., రౌడీలతో వచ్చినా .. భయపడేదే లేదన్నారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలనే తమకు విజయం తెచ్చిపెడుతోందని ధీమా వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్డు, రాష్ట్ర, జాతీయ రోడ్లు , డ్రైనేజీలు, పట్టణ సివారు ప్రాంతాల్లో మౌలిక వసతులు, విద్యా, వైద్యం వంటి వాటికి గతంలో ఎన్నడూ లేని విధంగా నిధులు కేటాయిస్తూ.., అభివృద్ధిపథంలోముందుకుతీసుకుపోతున్నామన్నారు

**అభివృద్ధికి పెద్దపీట.. అరాచకంపై ఉక్కుపాదం..!**

మాచర్ల నియోజకవర్గంలో అభివృద్ధికి పెద్దపీట వేస్తూ.. అరాచకాలపై ఉక్కుపాదం మోపుతున్నామని ఎమ్మెల్యే జూలకంటి చెప్పారు. కూటమి పార్టీలు వారు, వైసీపీ, ఇతర వర్గాలు వారు ఎవరైనా, ఎటువంటి వ్యాపారాలు చేసుకుంటున్నా.. వారి వద్ద నుంచి సింగిల్ పైసా కూడా కమిషన్ ను ఆశించేది లేదని పేర్కొన్నారు. మీ హయంలో ఏ విధంగా దోచుకున్నారో నిరూపితమైయ్యాయని వివరించారు. తాగు,సాగు, రోడ్లు, మౌలిక వసతుల ప్రాజెక్టుల అభివృద్ధి.., ఉద్యోగం, ఉపాధి, పారిశ్రామీకరణ వంటి అనేక రంగాలకు ఊతం ఇచ్చేలా కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడునియోజకవర్గంలో పాలనను సాగిస్తున్నారని వెల్లడించారు. ఈ సమావేశంలో కూటమి పార్టీల నాయకులు పంగులూరి అంజయ్య, కజ్జం సైదయ్య, రాజబోయిన మధు, కళ్లం రామాంజిరెడ్డి, యెనుముల కేశవరెడ్డి, కొమెర దుర్గారావు, మాచర్ల వాసు, వజ్రం నాయక్, మంజుల వెంకటేశ్వర్లు, బత్తుల అంకమరావు, కాంతి కుమార్, లాల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరును రోల్ మోడల్గా తీర్చిదిద్దుతాం : పొంగూరు షరణి

**- రూపాయికే విలాసవంతమైన ఫంక్షన్ హాల్**

**- మంత్రి నారాయణ ప్రజా నిబద్ధత నిదర్శనం**

**- 1.40 కోట్లతో రేబాల పార్కు అభివృద్ధి పర్యటించి హర్షం వ్యక్తం చేసిన పొంగూరు షరణి**

**- ఈ నెల 16న నెల్లూరుకు మంత్రి నారా లోకేష్**

**- ఆర్ ఎస్ ఆర్ డిఎస్ఆర్.మోడల్ స్కూల్స్ పరిశీలించిన పొంగూరు షరణి**



**నెల్లూరు, సెప్టెంబర్ 12, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

మా నాన్న మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఎన్నికల ప్రచారంలో 8వ డివిజన్లో పర్యటించినప్పుడు పండు అనే చిన్నారి కోరిన హామీని నెరవేర్చి, ఆ బాలుడి చేతుల మీదుగానే పార్కును ప్రారంభించడం ఆయన నైతికతకు, ప్రజా నిబద్ధతకు నిదర్శనమని మంత్రి నారాయణ కుమార్తె పొంగూరు షరణి తెలిపారు. 25 లక్షలు, కార్పొరేషన్ 1.15 కోట్లు నిధులతో మొత్తం 1.40 కోట్ల అంచనాతో నిర్మించిన ఈ ప్రాజెక్టులో అధునాతన జిమ్, కమ్యూనిటీ హాల్ అందుబాటులోకి వచ్చాయని, పేదలకు ప్రైవేట్ హాల్స్ భారం కాకూడదనే ఏకైక ఉద్దేశంతో సెంట్రల్ ఏసి 500 మంది కెపాసిటీ, విశాలమైన పార్కింగ్ ఉన్న హాల్ను కేవలం రూపాయికే అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ నెల 16న ఐటీ మంత్రి నారా లోకేష్ పర్యటన నేపథ్యంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్తో కలిసి స్టోన్ హౌస్ పేటలోని ఆర్ఎస్ఆర్ మూలాపేటలోని డి ఎస్ ఆర్ పాఠశాలల ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం రేబాల పార్కును పర్యటించిన షరణి, అక్కడ ఉన్న వాతావరణం, జిమ్ ఎక్విప్మెంట్ చాలా బాగుందని, ఎంతో ఆహ్లాదకరంగా ఉందని తీవ్ర సంతృప్తి వ్యక్తం చేస్తూ తమ నాన్న ఇచ్చే ప్రతి మాటనూ ఖచ్చితంగా పాటిస్తూ నెల్లూరును రోల్ మోడల్గా తీర్చిదిద్దుతారని స్పష్టం చేశారు. ఇప్పటికే నగరంలో 35 పార్కులను అందుబాటులోకి తెచ్చామని, త్వరలోనే వాటర్ స్పోర్ట్స్, అడ్వెంచర్ పార్కులను కూడా ప్రారంభించబోతున్నామని వెల్లడించగా, అక్కడ తనతో సరదాగా గడిపిన పిల్లలు థాంక్యూ నారాయణ సార్, థాంక్యూ షరణి అంటూ ఎంతో ఆనందంతో కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 8వ డివిజన్ క్లస్టర్ ఇంచార్జి తిరుమల నాయుడు,కో క్లస్టర్ హేమంత్,వైస్ ప్రెసిడెంట్శేఖర్,మల్లి,అజయ్,సుబ్బారావు,తదితరు లు పాల్గొన్నారు.

# మృతి చెందిన వేమన్న మృతదేహానికి నివాళులు అర్పించిన దండోరా నాయకులు



**శ్రీ సత్య సాయి జిల్లా ,ఆమడగూరు మండలం ,సెప్టెంబర్ 12వ తేదీ2026,శనివారం జన సముద్రం న్యూస్**

అమడగూరు మండల కేంద్రంలోని అమడగూరు దళితవాడగ్రామం లో తండ్రి పూలికుంట వేమ తల్లి గంగులమ్మ మాజీ సర్పంచ్ పూలికుంట వేమన్న 12వ తేదీ తెల్లవారుజామున మరణించినాడు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అమడగూరు మండల అధ్యక్షులు యనమల గంగులప్ప మండల ఉపాధ్యక్షులు ఎస్పీ నరసింహులు

మండల ప్రధాన కార్యదర్శి వాణిల దొడ్డప్ప మండల గౌరవ సలహాదారులు రామాంజలు పూలకుంటపల్లి చెవుల చెవుల నంజ ప్ప మరిమేకల లక్ష్మీనారాయణ కక్కల మునిస్వామి లక్ష్మీదేవికార్యవర్గ సభ్యులు సందర్శించి ఆమడగూరు గ్రామానికి చెందిన మృతి చెందిన పూలుకుంట వేమన్న మృతుడు ఆత్మశాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు మనోధర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతుని ప్రార్థించారు అంత్యక్రియలలో పాల్గొన్నారు

ఈ కార్యక్రమంలోపూలి కుంటపల్లి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గ్రామ అధ్యక్షులు యనమల గంగులప్ప ఆమడగురు ఎమ్మార్పీస్ గ్రామ కమిటీ అధ్యక్షులు రవిచంద్ర అంజి కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం వినాయక చవితిని ఆనందోత్సాహాలతో జరుపుకోవాలి : ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 12;**

వినాయక చవితి పర్వదినాన్ని ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతి ప్రతిమలను పూజించాలని మాచర్ల నియోజకవర్గఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పిలుపునిచ్చారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేస్తున్న మట్టి గణపతి ప్రతిమలు, వినాయక వ్రతకల్ప పుస్తకాలను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వినాయక చవితి పండుగను భక్తి, ఆధ్యాత్మికతతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ నిర్వహించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్తో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని, అందువల్ల సహజసిద్ధమైన మట్టితో తయారు చేసిన గణపతి ప్రతిమలను పూజించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చన్నారు. మట్టి గణపతుల వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ వాసవి క్లబ్ సభ్యులు ఉచితంగా ప్రతిమలను, వ్రతకల్ప పుస్తకాలను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. భక్తులు గణనాథుడిని భక్తిశ్రద్ధలతో పూజించి, పండుగ సందేశాన్ని సమాజంలో చాటాలని సూచించారు.

వినాయక చవితి సందర్భంగా యువత, ప్రజలు ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, నిబంధనలను పాటిస్తూ పర్యావరణానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా వేడుకలు జరుపుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ రీజనల్ ఛైర్మన్ ఒరుగంటి చెన్నకేశవరావు, క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు చుండూరు సత్యనారాయణ, బచ్చు రాజకుమార్, కోశాధికారి బత్తుల వీరబ్రహ్మం, సభ్యులు గంగిశెట్టి రాధాకృష్ణమూర్తి, భవనాశి రవితేజ, కొత్తూరు చందు తదితరులు పాల్గొన్నారు.

# జి. మాడుగుల మండలం సులుభం పంచాయతీ లో తెలుగు దేశంనాయకులు పర్యటన





**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్ తేది సెప్టెంబర్ 12**

అల్లూరి జిల్లా జి. మాడుగుల మండలంలో ఏ పి టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు జి మాడుగుల మండలం సలభం పంచాయితీలో పర్యటనలో భాగంగా సులభం పంచాయతీకి చెందిన నాలుగు గ్రామాల ప్రజలు తెలుగుదేశం పార్టీ ఇస్తున్నటువంటి సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై సుమారు వందమంది యువత గ్రామస్తులు పాడేరు టిడిపి ఇన్చార్జ్ గిద్ది ఈశ్వరి మరియు టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగినది. కూటమి ప్రభుత్వం లో ప్రజలకూ మేలు తృప్తి ఆదరణ ఉంది తప్ప కుండా పార్టీ బలోపేతానికి మేము కూడ కృషి చేస్తాము అని తెలుగుదేశం తీర్థం పుచ్చు కున్న వాళ్ళు ముక్తా కంఠంతో తెలియ జేశారు.

సంతోషముతో గిడ్డి ఈశ్వరి, కిల్లో రమేష్ తిరిగి ప్రయాణం చేసి వెళు తున్నతరుణం లోఈ పర్యటన ఎంతో ఆనందం ఇచ్చింది అని, ఆ ప్రజలకూ అభినందనలు తెలిపారు.

# అభివృద్ధి పనులతో ప్రజల గుండెల్లో మద్దిపాటి జక్కంపూడి వ్యాఖ్యలను తిప్పికొట్టిన కూటమి నేతలు



సమావేశంలో మాట్లాడుతున్న కూటమి నేతలు

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 12 ద్వారకాతిరుమల**

అభివృద్ధి పనులతో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రజల గుండెల్లో నిలుస్తున్నారని, అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వైసీపీ మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా వ్యాఖ్యలను కూటమి నేతలు తిప్పికొట్టారు.

ద్వారకాతిరుమలకు రూ.10 కోట్ల నిధులు మంజూరు చేయించడంపై కూటమి శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది. భీమడోలు - ద్వారకాతిరుమల ఫోర్ లేన్ రోడ్డుకు రూ.5 కోట్లు, గ్రామ అభివృద్ధికి రూ.5 కోట్లు ఎమ్మెల్యే చొరవతో మంజూరయ్యాయని నేతలు తెలిపారు.రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ లంక సత్యనారాయణ మాట్లాడుతూ.. అభివృద్ధితో ప్రజల గుండెల్లో మద్దిపాటి నిలుస్తుంటే, అనుచిత వ్యాఖ్యలతో జక్కంపూడి రాజా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ద్వారకాతిరుమల అభివృద్ధిని అడ్డుకునే ఏ శక్తినీ సహించబోమని హెచ్చరించారు.ప్రజా సంక్షేమమే తమ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నేతలు స్పష్టం చేశారు.ప్రముఖ పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు, స్థానికులకు ఈ రోడ్డు విస్తరణంతో ప్రయాణ సౌకర్యం మెరుగుపడుతుందన్నారు. అలాగే స్మశానవాటిక, లింగయ్య చెరువు సుందరీకరణ, ఎస్సీ కమ్యూనిటీ హాల్, రోడ్ల విస్తరణ పనులు చేపట్టనున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఏపూరి దాలయ్య, సొసైటీ చైర్మన్లు బొబ్బ రాము, అద్దంకి శేఖర్, అక్కిశెట్టి సుధాకర్, మండల జనసేన అధ్యక్షులు దాకరపు నరసింహమూర్తి, వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ, తెలుగు యువత నాయకులు పాతూరి సహృదయ, మండల ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, మండల యువ నాయకుడు మెగతడకల ఓం ప్రకాష్ ,ఐటీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్, టిడిపి గ్రామాధ్యక్షులు పాకనాటి శేషుబాబు, జనసేన గ్రామాధ్యక్షులు కోట అంజిబాబు, బిజెపి గ్రామాధ్యక్షులు మెట్టపల్లి మాణిక్యాలరావు తదితర కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram